నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
శనివారం
14 సెప్టెంబరు
2024
పేజీలు 8
గుంటూరు
పల్నాడు



పొన్నూరు మాజీ శాసనసభ్యులు కిలారి వెంకట రోశయ్య జనసేన పార్టీలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నాడు. ఈ నెలాఖరుకు లేదా అక్టోబర్ మొదటి వారంలో జనసేనలో చేరేందుకు గ్రీన్ సిగ్నల్ లభించినట్లు తెలుస్తోంది, 2019లో పొన్నూరు నుండి గెలుపొందిన రోశయ్య 2024లో గుంటూరు పార్లమెంటు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. పొన్నూరు ఎమ్మెల్యేగా పోటీ చేయాలని రోశయ్య భావించినా వైకాపా అధినేత వైయస్ జగన్ ఆయన్ని బలవంతంగా గుంటూరు పార్లమెంటు స్థానానికి పంపినట్లు అప్పట్లో వార్తలు వచ్చాయి. అయిష్టంగా పోటీ చేసిన రోశయ్య ఓటమి పాలయ్యారు. దీంతో గత రెండు నెలల క్రితం ఆయన వైకాపా పార్టీకి రాజీనామా చేశారు. ఇప్పుడు కిలారు జనసేన వైపు అడుగులు వేస్తున్నారు.

## జనసేనలోకి
# కిలారి రోశయ్య

- ఈ నెలాఖరు నాటికి పార్టీలో చేరే అవకాశం
- జనసేన నుంచి గ్రీన్ సిగ్నల్ లభించినట్లు సమాచారం
- ఇప్పటికే అనుచరుల అభిప్రాయాన్ని సేకరించిన కిలారు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** పొన్నూరు నియోజకవర్గం మాజీ శాసనసభ్యుడు కిలారు రోశయ్య జనసేన పార్టీలో చేరెందుకు రంగం సిద్ధమైనట్లు అత్యంత విశ్వసనీయంగా తెలిసింది. ఇప్పటికే ఆయన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి, ఆ పార్టీ క్రియాశీలక సభ్యత్వానికి రాజీనామా చేశారు. అప్పటినుంచి కిలారు అడుగులు జనసేన వైపు వేస్తున్నట్లు తెలుస్తోంది. ఆయన వియ్యంకుడు తిరుపతి ఎమ్మెల్యే శ్రీనివాసులు కూడా కిలారు రోశయ్యను జనసేనలోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో వ్యూహాత్మకంగా వైసిపి టికెట్ తెచ్చుకున్న రోశయ్య పొన్నూరు అసెంబ్లీ నుంచి పోటీ చేసి అప్పుడు తెదేపా అభ్యర్థి ధూళిపాల నరేంద్ర పై గెలుపొందారు. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో తిరిగి పొన్నూరు వైసిపి అభ్యర్థిగా పోటీ చేసేందుకు విశ్వ ప్రయత్నాలు చేశారు. కానీ వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి రోశయ్యకు పొన్నూరు అసెంబ్లీ టికెట్ నిరాకరించారు. ఆయనను గుంటూరు పార్లమెంటు వైకాపా అభ్యర్థిగా పోటీకి నిలిపారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీపై ఉన్న తీవ్ర వ్యతిరేక లో. కిలారు ఓటమి పాలు కావాల్సి వచ్చింది. దీంతో ఆయన తీవ్ర మనోవేదనకు గురయ్యారు. సొంత పార్టీలోని వ్యక్తులే కొంతమంది తన ప్రత్యేకంగా ప్రచారం చేయడం వల్ల తాను ఓటమిపాలు కావాల్సి

మిగతా 3లో..

# స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి



- గుంటూరు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి పిలుపు
- ప్రజలు భాగస్వాములు కావాలి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** జిల్లాలో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాలు ఈ నెల 17 నుండి అక్టోబరు 1వ తేదీ వరకు ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం సంబంధిత శాఖలు విజయవతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ అధ్యక్షతన స్వచ్ఛతా హీ సేవా 2024 కార్యక్రమాల నిర్వహణకు సంబంధించి సంబంధిత శాఖల అధికారులతో జిల్లా స్థాయి స్టీరింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ మాట్లాడుతూ అక్టోబరు 2 గాంధీ జయంతి సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని పట్టణాలు,

మిగతా 3లో..









వరదబాధితుల, వైద్యసేవలో వైద్యఆరోగ్య శాఖాధికారిణి ..2లో

ఆర్.వి.ఆర్ & జె.సి.లో ఉత్సాహంగా " ఫ్రెషర్స్ డే" వేడుకలు ..3లో

నిజమైన ప్రేమ ఎవరిది చిత్రం ప్రారంభం ..8లో

## ఏచూరికి ఘనంగా నివాళి



**తాడికొండ, మేజర్ న్యూస్ :** సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి కి సిపిఐ, సిపిఎం పార్టీలు శుక్రవారం నివాళు లు అర్పించాయి. తాడికొండ బస్టాండ్ సెంటర్లో చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పేద, బడుగు, బలహీన వర్గాలు, రైతు, వ్యవసాయ కార్మికుల కోసం ఆయన చేసిన సేవలను పలువురు కొనియాడారు. ఆయన ఆశయాలు కొనసాగించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. కార్యక్రమంలో సిపిఐ తాడికొండ నియోజకవర్గ కార్యదర్శి ముప్పాళ్ళ శివశంకరరావు, కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కాబోతు ఈశ్వరరావు, తాడికొండ ఏరియా కార్యదర్శి ఖమ్మంపాడు దేవుని దయ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా నాయకులు గుర్రంకొండ సత్యానందం, కనకాల పూర్ణచంద్రరావు, ఇమ్మడి రామారావు, జోజి, బానావత్ భద్రయ్య పాల్గొన్నారు.

## పొనుగుపాడులో సీతారాం ఏచూరికి నివాళి



**ఫిరంగిపురం మేజర్ న్యూస్:** సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి అమరజీవి కామ్రేడ్ సీతారాం ఏచూరి చిత్రపటానికి సీపీఎం పార్టీ మండల కార్యదర్శి మస్తాన్ వలి పూలమాలను వేసి ఘనంగా నివాళులర్పించారు. శుక్రవారం ఫిరంగిపురం మండలం పొనుగుపాడు గ్రామంలో సీతారాం ఏచూరి సంతాప కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామ్రేడ్ సీతారాం ఏచూరి మహోన్నత రాజకీయ విలువలతో పనిచేసిన మహా వ్యక్తి అని అన్నారు.ఐదు దశాబ్దాలకు పైగా రాజకీయ ప్రయాణంలో ఉన్న ప్రముఖ నాయకుడు, సిపిఎం అగ్రనేత శ్రీ సీతారాం ఏచూరి విద్యార్థి కార్యకర్తగా ప్రారం భించినప్పటి నుండి, శ్రీ ఏచూరి ఎల్లప్పుడూ అణగారిన మరియు సామాన్య ప్రజల గొంతుగా ఉండేందుకు కృషి చేశారు. అని తెలిపారు ఈకార్యక్రమంలో స్థానిక కమ్యూనిస్టు నాయకులు కార్యకర్తలు పాల్గొని నివాళులు అర్పించారు.

## సరిపూడి అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహార మాసోత్సవాలు



**మేడికొండూరు మేజర్ న్యూస్:** బాలింతలు, గర్భిణులు, కిశోర బాలికలు నిత్యం పోష కాహారం తీసుకొని రక్తహీనత బారిన పడకుండా జాగ్రత్త పడవచ్చు అని ఐసీడీఎస్ సూపర్ వైజర్ టి హేమలత తెలిపారు. శుక్రవారం ఫిరంగిపురం ప్రాజెక్టు పరిధిలోని మేడికొండూరు మండలం సరిపూడి గ్రామం అంగన్వాడీ కేంద్రంలో జరిగిన పోషణ మాసోత్సవాలలో ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు కలిగిన ఆహార పదార్థాల తయారి మరియు ప్రభుత్వ పంపిణీ పోషకాహారం వినియోగం పై గర్భిణీలు, బాలింతలకు మరియు బిడ్డ తల్లులకు అవగాహన కల్పించారు. రక్తహీనత ను అధిగమించేందుకు మునగాకు,తోటకూర, పాలకూర,చిక్కీలు, పుచ్చకాయలు, సీతాఫలం, ఖర్జూరాలు, మొదలైన వాటిని రోజువారీ ఆహారంలో చేర్చుకోవాలని తెలిపారు.కార్యక్రమంలో మహిళా పోలీసు కామేశ్వరి, అంగన్వాడీ కార్యకర్త వై లక్ష్మీ,సహాయకురాలు సౌజన్య, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ పండుకు నేలపాడు గ్రామస్తులు రెండు లక్షల చెక్కులు అందజేత



**తుళ్లూరు మేజర్ న్యూస్:** విస్తరంగా వర్షాలు కురిసిన నేపథ్యంలో వరద బాధితులకు నేలపాడు గ్రామస్తులు ఇరువురు ఒక్కొక్కరు లక్షరూపాయల చెక్కును తాడికొండ శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ కు గుంటూరు టీడీపీ కార్యాలయంలో శుక్రవారం అందజేశారు. రాజధాని ప్రాంతమైన నేలపాడు గ్రామానికి చెందిన గుజ్జర్లపూడి రాజ్యలక్ష్మి మరియు మన్నే లక్ష్మణరావు లు సీఎం రిలీఫ్ ఫండ్ కు చెక్కులను అందించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన పిలుపుమేరకు పేద బడుగు బలహీన వర్గాలకు సహాయం చేద్దామని, తోటి వారిని ఆదుకోవాలని లక్ష్యంగా ముఖ్యమంత్రి ఇచ్చిన పిలుపుమేరకు తమ వంతుగా సహాయం చేశామని వారు పేర్కొన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి కొరకు అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు చేయూతగా అండగా ప్రతి ఒక్కరు ఉండాలని ఆశాభవాన్ని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో తనేకుల వెంకట సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# ఇది రహదారి కాదు మృత్యు కోన ప్రాణాంతకమైన ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోని అధికారులు

## ప్రజ ప్రతినిధులారా మా మనవిని ఆలకించండి



**తెనాలి క్రైమ్ మేజర్ న్యూస్ :** నిత్యం ప్రమాదాలు గుంటలు లేని రహదారి లేదని మృత్యు మార్గంలో ప్రయాణిస్తున్నట్లుగా ఉందంటున్న వాహనదారులు. తెనాలి మండల పరిధిలోని నందివెలుగు నుండి గుంటూరుకు వెళ్లే ప్రధాన రహదారి నిత్యం వాహనాలతో రద్దీగా ఉంటుంది. ఇదే రహదారిపై భారీలారీలు, స్కూలు బస్సులు,విపరీతంగా ఆటోలు అనేక వాహనాలు ప్రయాణిస్తూ ఉండగా, ఈ రహదారి అంతా అగాధము లాంటి గుంటలతో నిండిపోయిందని, పగటి పూటైతే కొంతవరకు వాహనదారులు తప్పుకుంటున్నారని కానీ రాత్రి వేళల్లో ఊహించరాని రీతిలో వాహనదారులు, పాదచారులు గుంటలలో పడి అనేకులు ప్రాణాంత కరమైన ప్రమాదాలకు గురిఅవుతున్నారని,ఆయా గ్రామస్తులు,వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నందివెలుగు నుండి హప్ పేట వరకు నడవలేని దుస్థితిలో ఈ ప్రధాన రహదారి ఉందని ,ఇలా ఉన్నా భారీ వాహనాలతో పాటు ఆటోలు, ఇతర వాహనాలు ప్రయానించటం వలన రోడ్డు ఇంకా దెబ్బతినటం వలన ప్రమాదాలు అధికమిస్తున్నాయి. వాహనదారులకు ప్రమాదం జరగగానే పోలీసువారు కేసుకట్టి దర్యాప్తు చేస్తున్నామని అంటున్నారు,కానీ మనిషికి జరిగిన ప్రమాదం ద్వారా కుటుంబానికి నష్టం కలిగి జీవనపరిస్థితులు అంధకారంలో పడిపోతున్నాయని,కనీసం ఆర్.అండ్.బి.అధికారులైన తాత్కాలికమైన మరమ్మతులైన చేయాలని అదే విధంగా మంత్రి వర్యులైన నాదెండ్ల మనోహర్ ఈ రహదారిపై స్పందించి తక్షణ చర్యలు తీసుకుని రోడ్ల నిర్మాణానికి కృషి చేయాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# పౌష్టికాహారం తీసుకుంటే రక్తహీనత దరిచేరదు



**తాడికొండ మేజర్ న్యూస్ :** పౌష్టికాహార మాసోత్సవాల్లో భాగంగా ఫిరంగిపురం జె.సి.డి.జి ప్రాజెక్టు పరిదిలోని ఐసిడిఎస్ ఏ.డబ్ల్యు.డబ్ల్యు ఎంవి సుబ్బాయమ్మ ఆద్వర్యంలో తాడికొండ గ్రామంలోని ఎస్.వి.వి హైస్కూల్ నందు కిషోర్ బాలికలకు రక్తహీనత దుష్పరిణామాలు నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా హెచ్ఎం ఏవి వరప్రసాద్ మాట్లాడుతూ కిశోర ప్రాయంలో రక్తహీనతకు గురైతే పిల్లలు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యముపై చెడు ప్రభావం పడుతుందని అందువల్ల పిల్లలు పౌష్టికాహారం తీసుకోవడంతో పాటు ఐరన్ టాబ్లెట్స్ వేసుకోవాలని తెలిపారు. ఎంవి సుబ్బయమ్మ మాట్లాడుతూ కిషోర్ బాలికలలో రక్తహీనత వలన పెరుగుదల లోపిస్తుందని, చదువుపై ఏకాగ్రత లోపిస్తుందని, త్వరగా అలసిపోతారని దీని నివారించడానికి మునగాకు, పాలకూర, తోటకూర, వేరుశనగ, బెల్లం, ఖర్జూరం, ఎండు ద్రాక్ష, మాంసం, చేపలు వంటి ఐరన్ ఉన్న ఆహారం, ప్రతిరోజు విటమిన్ సి ఉండే నిమ్మ పండు తీసుకోవాలని, తాగి జావా క్యారెట్ జ్యూస్ బీట్రూట్ జ్యూస్ తాగడం వలన రక్తహీనత దరిచేరదని తెలిపారు. అవగాహనతో ఆహారం తీసుకుంటే ఆరోగ్యంగా ఉండవచ్చునని తెలిపారు. తదనంతరం కిశోర బాలికలతో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఏ.డబ్ల్యూ.డబ్ల్యూ.ఎస్ శివ పార్వతి, రజిని, మంగమ్మ, నాగలక్ష్మి, ఆశా కార్యకర్తలు కోటేశ్వరి, శశి, భాగ్యలక్ష్మి, మీరాభి తదితరులు పాల్గొన్నారు.

## వరదబాధితుల, వైద్యసేవలో వైద్యఆరోగ్య శాఖాధికారిణి



**తెనాలి మేజర్ న్యూస్ :** భారీ వర్షాలకు, తెనాలి డివిజన్లో, ముంపు గ్రామాలైన, అన్నవర పులంక, పిడపర్తిపాలెం, గొడవర్రు, గుదిబండి వారి పాలెం, తదితర ప్రాంతల్లో, వరద తగ్గాక, ప్రజలకు కలిగే అంటువ్యాధులు, కలుషిత నీటిని తాగటం వల్ల వచ్చే, డేఏరియా, విష జ్వరాలు, లాంటి వ్యాధులకు, తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి, ప్రజలకు వివరిస్తున్న, ఉప జిల్లావైద్య ఆరోగ్యశాఖ అధికారిణి, అయిన ఈ. అన్నపూర్ణ ఈమె పరిధిలో నిర్వహించే బాధ్యతలో ఎంతో నిబద్దతో తన సిబ్బందితో చాలా చాకచక్యంగా విధులు నిర్వహిస్తూప్రజలమన్ననలను చూరగొనుచున్నారు. తన విధి నిర్వహణలో భాగంగా ప్రజల యొక్క ఆరోగ్యానికి సంబంధించిన విషయంలో తన యొక్క సూచనలతో తన సహిద్యోగుల్ని ఈమె ముందుండి నడిపిస్తుంటారు. తెనాలి డివిజన్ పరిధిలో చేబ్రోలు ,దుగ్గిరాల, ఈమని, కోలకలూరు, మున్నంగి, వేజెండ్ల, సంఘంజాగర్ల మూడి, మరియు 6 అర్బన్ హెల్త్ సెంటర్స్. ఈమె ఆధీనంలో ఉంటాయి పిఏసి,తనిఖీలు మరియు నిర్వహణ,వాక్సినేషన్ లాంటి కార్యక్రమాలను నిర్వహిస్తుంటారు. జిల్లానోడల్అధికారి గా, (ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రామ్) జిల్లాలోని 29 పిహెచ్ సి,లను నిర్వహణ బాధ్యతలను కూడా ఈమె చూస్తారు. అలాగే ప్రతి పిహెచ్ సి ఏరియాలో నెలకు రెండుసార్లు, డాక్టర్ లు ఇంటింటికి వెళ్ళి వైద్య సేవలు అందించటమే కాకుండా,పర్యవేక్షణ కూడా ఈమె నిర్వహిస్తారు.

## చిన్న సినిమాల విడుదలకు ఇదే సరైన పరిష్కారం

### ఏపి మా అధ్యక్షుడు, దిలీప్ రాజా



**తెనాలి రూరల్ న్యూస్ :** సాంకేతిక సామర్థ్యంతో ఇటీవలే రూపొందించిన టెంట్ లోపల పెద్ద స్క్రీన్ తో తెలుగు రాష్ట్రాల్లోని 1104 మండలాల్లో సినిమాలను ప్రదర్శిస్తే చిన్న సినిమాలన్నీ విడుదలకు నోచుకుంటాయని ' మా- ఎపి' వ్యవస్థాపక అధ్యక్షులు,సినీ దర్శకుడు దిలీప్ రాజా అభిప్రాయం వ్యక్తం చేశారు. స్థానిక మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్, ఆంధ్ర ప్రదేశ్ 24 విభాగాల యూనియన్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన ' మా- ఎపి' కార్య నిర్వాహక సభ్యుల సమావేశంలో మాట్లాడుతూ కేవలం 50/- రూపాయల టిక్కెట్ తో అన్ని మండల కేంద్రంలోనూ అలాగే మేజర్ పంచాయితీలలో చిన్నసినిమాలను ప్రదర్శించడానికి ముందుకు వచ్చిన ఔత్సాహికులకు, చిన్న డిస్ట్రిబ్యూటర్లకు ప్రభుత్వం అవకాశం కల్పించవలసిందిగా సూచించారు. వినోదాన్ని ప్రజల ముందుకు తీసుకువస్తున్న నేపథ్యంలో పన్ను మినహాయింపు, ఉచిత విద్యుత్తును అందిస్తే చిన్న సినిమాలు బ్రతుకుతాయని ఆయన చెప్పారు. దీర్ఘకాలంగా వందలకొద్దీ చిన్నసినిమాలకు ధియేటర్లు ఇచ్చేవారులేక ఇప్పటికీ విడుదల కాకండా ఆగిపోయాయని దిలీప్ రాజా విచారం వ్యక్తం చేశారు .పెద్ద హీరోల సినిమాలకు ఆయా అభిమానులు కలెక్షన్ల వర్షం కురిపిస్తున్నారని చిన్న సినిమాల ప్రదర్శనకు ధియేటర్లు దొరకటం లేదని ఆయన వాపోయారు.ఒక మాసంలో పెద్దసినిమాలను మూడువారాలు ప్రదర్శించుకొని ఒక్క వారం చిన్న సినిమాలకు అవకాశం కల్పించే విధంగా యూనియన్లతో ప్రభుత్వం చర్చలు జరపాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సమావేశంలో నటులు మిలటరీ ప్రసాద్,అమీర్ చౌదరి,బసవయ్య పాల్గొన్నారు.

## రూ.3 కోట్ల చెక్కు అందజేత



**మంగళగిరి మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో వరద బాధితుల సహాయార్థం ఆంధ్రప్రదేశ్ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ప్రో చాన్సలర్ డాక్టర్ పి సత్యనారాయణన్ ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.3 కోట్ల విరాళాన్ని అందజేశారు. శుక్రవారం సాయంత్రం అమరావతి సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును కలిసిన డాక్టర్ సత్యనారాయణన్ బృందం రూ 3 కోట్ల చెక్కును సీఎంకు అందజేశారు. రాష్ట్రంలో వరద బాధితులకు బాసటగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సహాయ చర్యలు ప్రశంసనీయమని డాక్టర్ సత్యనారాయణన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎస్ఆర్ఎం యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. సీఎంను కలిసిన వారిలో ఎస్ఆర్ఎం ట్రస్టీ బాలాజీ సత్యనారాయణన్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (రీసెర్చ్) ప్రొఫెసర్ డి నారాయణరావు, రిజిస్ట్రార్ ఆర్ ప్రేమ్ కుమార్ ఉన్నారు.

## వరిలో ఆకు ముడతపై దృష్టి పెట్టాలి



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** రైతులు వరిలో ఆకు ముడత తెగులుపై దృష్టి సారించాలని ఆచార్య ఎన్జీరంగా విశ్వవిద్యాలయం ఏరువాక కేంద్రం గుంటూరు జిల్లా సమన్వయకర్త డాక్టర్ ఎం నగేష్, సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ఎన్. వెంకటలక్ష్మి కోరారు. గుంటూరు రూరల్ మండలం జొన్నలగడ్డ గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ వంగా నవీన్ రెడ్డి పంట పొలాలను శుక్రవారం వారు సందర్శించారు. వరిలో ఆకు ముడత నివారణ కోసం ట్రైకో గామా అనే పరాన్న జీవులను పంట పొలంలో విడుదల చేశారు. పత్తిలో గులాబీ రంగు పురుగు నివారణకు మరొక రైతు పంట పొలంలో లింగాకర్షణ బుట్టలను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ వంగా నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్.వి.ఆర్ & జె.సి.లో ఉత్సాహంగా " ఫ్రెషర్స్ డే" వేడుకలు

## ర్యాగింగ్‌పై అవగాహన కార్యక్రమం



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** ఉజ్వల భవిష్యత్తుకు విద్యార్థి దశ కీలకం అని, ర్యాగింగ్, డ్రగ్స్ నిరోధానికి కఠిన చట్టాలు సత్వరమే అమలు జరుగుతున్నాయని గుంటూరు అర్బన్ ఎస్.పి. ఎస్. సతీష్ కుమార్ పేర్కొన్నారు. స్థానిక చౌడవరం లోని ఆర్.వి.ఆర్ & జె.సి. ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం "ఫ్రెషర్స్ డే" వేడుకలు మరియు "ఇల్-ఎఫెక్ట్స్ అఫ్ ర్యాగింగ్" పై అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గుంటూరు అర్బన్ సూపెరిటెండెంట్ అఫ్ పోలీస్ ఎస్. సతీష్ కుమార్-ఐ.పి. ఎస్, విశిష్ట అతిధిగా టి. లీలావతి సెక్రటరీ, డి ఎల్ ఎస్ ఏ- కం-సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) గుంటూరు పాల్గొన్నారు. అతిధులు మరియు కళాశాల సిబ్బంది చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వాలన చేసి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్.పి. సతీష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు విలువైన సమయాన్ని వృధా చేయకుండా తాము ఎంచుకొన్న కోర్సులలో నైపుణ్య వృద్ధి దిశగా రాణించాలని కోరారు. సాంకేతిక మాధ్యమాల ద్వారా ప్రతి సంఘటన త్వరితగతిన అందరికి చేరుతున్న సమయంలో ప్రతి అవాంఛనీయ, వికృతమైన, వ్యక్తికి మరియు సమాజానికి హానికలిగించే ప్రతి అంశాన్ని పోలీస్ శాఖ పరిశీలించిన పిదప సత్వరమే శిక్షలు అమలవుతున్నాయని సూచించారు. సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు స్నేహ పూరిత వాతావరణాన్ని, వారి విద్యాభ్యాసంలో ధైర్యాన్ని నింపుతూ మార్గదర్శకులుగా వుండాలని పేర్కొన్నారు. జడ్జి టి. లీలావతి మాట్లాడుతూ జీవితంలో కళాశాల విద్యాభ్యాస సమయం మధుర జ్ఞాపకాలను నింపే విధంగా వుండాలని, ఆర్.వి.ఆర్ & జె.సి. ఇంజనీరింగ్ కళాశాల పూర్తి యాంటీ ర్యాంగింగ్ వాతావరణంలో, మెరుగైన విద్య ద్వారా ఉన్నత ఉద్యోగాల సాధనతో కళాశాల కీర్తి అతున్నంత శిఖరాలకు చేరడం అభినందనీయమని కొనియాడారు. ర్యాగింగ్, డ్రగ్స్ నిరోధానికి న్యాయ స్థానం ద్వారా అమలవుతున్న కఠిన చట్టాల గూర్చి ఈ సందర్భంగా ఆమె వివరిస్తూ చట్టాల పై సమాజంలో ప్రతి ఒక్కరికి అవగాహనను విద్యార్థులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అతిధులను కళాశాల సిబ్బంది సత్కరించారు. విద్యార్థుల్లో జోష్ నింపిన సాంస్కృతిక కార్యక్రమాలు: 2024 - 25 విద్యా సంవత్సర బి. టెక్ , ఎమ్. టెక్, ఎమ్.బి.ఏ , ఎమ్.సి.ఏ & బి బి ఏ కోర్స్ లలో ప్రవేశం పొందిన మొదటి సంవత్సర నూతన బ్యాచ్ విద్యార్థిని, విద్యార్థులకు స్వాగతిస్తూ కళాశాల సీనియర్ విద్యార్థులు, నిర్వహించిన గీతాలాపన, భరతనాట్యం, వెస్ట్రన్ డాన్స్, సోలో & గ్రూప్ డాన్స్ , మిమిక్రి, వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలలు ఉత్సాహభరితంగా సాగాయి. ఈ సందర్భంగా సీనియర్ విద్యార్థులు తమ అనుభవాలను, అనుభూతులను పంచుకున్నారు. ప్రతి విద్యార్థి ఉజ్వల భవిష్యత్తే తమ లక్ష్యమని ఆర్.వి.ఆర్ & జె.సి. ఇంజనీరింగ్ కళాశాల అధ్యక్షులు డా.రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డా. జగదీష్ కె. మద్దినేని పేర్కొన్నారు. కళాశాల యాజమాన్యం కల్పించిన అన్ని సదుపాయాలను సద్వినియోగపర్చుకొని భవిష్యత్ తరాలకు స్ఫూర్తి దాయకంగా వుండే విధంగా ఉన్నత స్థానాలకు చేరి, కళాశాల కీర్తి ప్రతిష్టతలు ఇనుమడింప చేయాలని కళాశాల సెక్రటరీ & కరెస్పాండెంట్ రాయపాటి గోపాల కృష్ణ, ట్రెజరర్ డా.కొండబోలు కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.కొల్లా శ్రీనివాస్, అకడమిక్ అండ్ ఆర్ & డి డైరెక్టర్ డా: కె.రవీంద్ర, కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్ & అడ్మినిస్ట్రేషన్ డా. ఎన్.వి. శ్రీనివాస రావు శుభాకాంక్షలు తెలుపుతూ ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాలలోని అన్ని విభాగాల అధిపతులు, అధ్యాపక,అధ్యాపకేతర బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# తుది దశలో వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు



**గుంటూరు సిటీ, మేజర్ న్యూస్ :** విజయవాడలోని 62వ డివిజన్ లోని వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు తుది దశకు వచ్చాయని, గత 24 గంటల్లోనే షుమారు 150 ట్రక్ ల వ్యర్థాలను ప్రజారోగ్య కార్మికులు తొలగించారని విజయవాడ 62వ డివిజన్ పర్యవేక్షణ అధికారి, గుంటూరు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం డివిజన్ లోని అంతర్గత వీధుల్లో వరద అనంతరం పేరుకున్న వ్యర్థాల తొలగింపును పర్యవేక్షణ చేస్తూ, ఆయా ప్రాంతాల్లో బాదితులకు దాతలు అందించిన దుప్పట్లను కమిషనర్ అందించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ విజయవాడ 62వ డివిజన్ పరిధిలో వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు తుది దశకు వచ్చాయని, ప్రజారోగ్య, ఇంజినీరింగ్ అధికారులు, సిబ్బంది సమన్వయంతో లోతట్టు ప్రాంతాల్లో నీటిని బెయిల్ అవుట్ చేయడం, వరద అనంతరం బురద తొలగింపు, డ్రైన్లపై ఆక్రమణల తొలగింపు చేపట్టామన్నారు. గత 24 గంటల్లోనే డివిజన్ పరిధిలో అంతర్గత వీధుల్లోని షుమారు 150 ట్రక్ ల వ్యర్థాలను తొలగించడం జరిగిందని పేర్కొన్నారు. ఇప్పటికే ప్రధాన డ్రైన్లలో వ్యర్థాలను శుభ్రం చేయడం జరిగిందన్నారు. అంటు వ్యాధులు ప్రబలకుండా ప్రతి వీధిలో బ్లీచింగ్ చల్లించడం, కాల్వల్లో దోమలు పెరగకుండా యాంటీ లార్వా స్ప్రే చేయించామని తెలిపారు. అతి త్వరలో డివిజన్ ని వరద ప్రభావం నుండి పునరుద్దరణ చేయడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. అనంతరం గుంటూరు మిద్దెతోట గ్రూప్ అడ్మిన్ చెలికాని సీతారామయ్య ఆధ్వర్యంలో సభ్యులు లఘువరపు సత్యనారాయణ, పులి ఆంజనేయులు, ధనుంజయ్ లు వరద బాధితులకు అందించిన 275 దుప్పట్లను పంపిణీ చేయడం జరిగింది. వరద ప్రభావంతో సర్వసం కోల్పోయిన వారికి అండగా నిలుస్తున్న ప్రతి ఒక్కరికీ ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నామని కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు.

## వివిఐటిలో ఘనంగా 'ఇంజనీర్స్ డే" వేడుకలు



**పెదకాకాని మేజర్ న్యూస్ :** భారతరత్న సర్.మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకుని నిర్వహించు జాతీయ ఇంజనీర్స్ డే వేడుకలను వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి కళాశాల నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలోని విద్యార్థి విభాగాలైన ది ఇన్స్టిట్యూషన్ అఫ్ ఇంజనీర్స్, ఐఐసి, ఏసిఎమ్, నిర్మణ ధ్రష్ట, సేమ్, ఐఈటిఈ అధ్వర్యంలో మైండ్ మెష్, రీ అసెంబుల్ ర్యాలీ, డవలపర్స్ డ్యుయో, సిగ్నల్ సిగ్మా, ఇమేజ్ హంట్, టెక్నికల్ క్విజ్ వంటి 18 సాంకేతిక అంశాలలో పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. నిర్మణ ధ్రష్ట విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో స్ట్రక్చరల్ ఇంజనీర్ వి. ప్లహల్లాద్చు నిర్దిష్ట సమాచారంతో నిర్మాణాలను ఎలా చేపట్టాలి అంశంపై విద్యార్థులకు వివరించారు. ఈ సాంకేతిక వేడులకు ముఖ్య అతిధులుగా తులసీ సీడ్స్ చైర్మన్ తులసీ రామచంద్ర ప్రభు హాజరయ్యారు. రామచంద్ర ప్రభు మాట్లడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులు ఆవిష్కరణలపై దృష్టి సారించాలని సమాజ శ్రేయస్సుకు ఉపయోగపడాలని అన్నారు. పూర్తిస్థాయిలో మేదస్సును వినియోగించి ప్రజల కోసం ఏమిచేయాలి అని ఆలోచించాలనీ అటువంటివారు దేశానికి సేవచేసిన వారు అవుతారని అన్నారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య స్ఫూర్తితో విద్యార్థులు మంచి ఇంజనీర్లుగా ఎదగాలని అన్నారు. వివిఐటి ఛైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ మాట్లడుతూ సమాజానికి మేలు చేసే ఇంజనీర్లుగా విద్యార్థులు ఎదాగాలని అన్నారు. ఈ కార్యక్రమములో ప్రిన్సిపల్ డా.వై. మల్లిఖార్జునరెడ్డి, తులసీ యోగేష్ చంద్ర, అకడమిక్డోన్ డా? కె.గిరిబాబు, అడ్మిన్డీన్ డా? ఎన్. కుమారస్వామి మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

## వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లుపై ముస్లిం పెద్దల అభిప్రాయాలను పరిగడించాలి
## గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** శుక్రవారం గుంటూరు నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు వక్ఫ్ సవరణ చట్టం బిల్లు జాయింట్ కమిటీ సభ్యులు లావు కృష్ణదేవరాయలుకు వక్ఫ్ఆస్తుల నిర్వహణ చట్టం సవరణపై శాసనమండలి మాజీ చైర్మన్ ఎం ఎ షరీఫ్, గుంటూరు తూర్పు శాసనసభ్యులు మొహమ్మద్ నసీర్ మరియు మత పెద్దలు కలిసి వినతి పత్రం అందించారు.కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రతిపాదించిన వక్ఫ్ ఆస్తుల నిర్వహణ చట్టం సవరణల పై భారతదేశవ్యాప్తంగా ముస్లిం సామాజిక వర్గం తీవ్ర ఆందోళన చెందుతున్నారని, సదరు చట్టాన్ని దేశవ్యాప్తంగా వ్యతిరేకత వ్యక్తం చేస్తున్న విషయం విధితమే. ప్రతిపాదిత వక్ఫ్ చట్టం సవరణ బిల్లుపై ముస్లింలలో బలంగా వ్యతిరేకతలు, భయాందోళనలు, అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారని ఈ సమస్యను రాష్ట్ర ముఖ్యంమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు మరియు నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు, వక్ఫ్ సవరణ చట్ట బిల్లుపై నియామింపబడ్డ పార్లమెంట్ జాయింట్ కమిటీ సభ్యులు అయిన శ్రీ లావు శ్రీకృష్ణదేవరాయలు గారి దృష్టికి వినతి పత్రం రూపంలో వ్రాతపూర్వకంగా అందించి వివరంగా అభ్యంతరాలు విడమర్చి అన్ని విషయాలు వివరంగా చెప్పామన్నారు. దీనిపై వారు స్పందిస్తూ ఏవైతే అభ్యంతరాలు ముస్లింలు వ్యక్తం చేస్తున్నారో వాటిని జాయింట్ పార్లమెంట్ కమిటీ సమావేశంలో చర్చించి తగు న్యాయం జరిగేలా తన వంతు సహకారం పూర్తిగా అందిస్తానని హామీ ఇచ్చినారు. రాష్ట్ర పార్టీ మైనారిటీ సెల్ అధ్యక్షులు మౌలానా ముస్తాక్ అహ్మద్, మైనార్టీ నాయకులు జమీర్, రఫీ, గౌస్, పాల్గొన్నారు.



## ముమ్మరంగా బిజేపి సభ్యత్వ నమోదు కార్యక్రమం



**గుంటూరు మేజర్ న్యూస్:** గుంటూరు జిల్లా రూరల్ మండలం వెంగళాయపాలెం గ్రామం లోని లో బిజేపి సీనియర్ నాయకులు ప్రముఖ హోమియో వైద్యులు డాక్టర్ కొండముది భగవాన్ దాస్ ఆధ్వర్యంలో బిజేపి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశం గతంలో ఎన్నడూ లేనివిధంగా పలు రంగాల్లో అభివృద్ధి సాధించింది అని ఈ అభివృద్ధి లో భాగస్వామిగా ఉండేందుకు వివిధ రంగాలకు చెందినవారు పార్టీ చేరుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో కె శ్రీనివాసరావు, కె కోటేశ్వరరావు,వై జయరాజు, తదితరులను భగవాన్ దాస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు కంచర్ల రాజేష్, శ్రీనివాస్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేనలో చేరేందుకు కిలారు రోశయ్య నిర్ణయం..!

(మొదటిపేజీ తరువాయి)

వచ్చిందని కిలారు భావిస్తున్నారు. ఈ తరుణంలో తన అనుచరులతో సమావేశం నిర్వహించిన రోశయ్య ఎట్టకేలకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. కొంతకాలం మౌనంగా ఉన్న రోశయ్య జనసేన పార్టీ వైపు దృష్టి సారించినట్లు తెలుస్తోంది. జనసేన లో ఉన్న కొంతమంది నేతలతో రోశయ్యకు సన్నిహిత సంబంధాలు ఉన్నట్లు తెలుస్తోంది. 2009 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తెనాలి నుంచి ప్రజారాజ్యం పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటరి పాలయ్యారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉన్న అనేకమంది కాపు నేతలు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ను. ఎన్నికల ముందు పెద్ద ఎత్తున విమర్శించినప్పటికీ కిలారు పవన్ కళ్యాణ్ ని కానీ, జనసేన పార్టీని కానీ విమర్శించిన దాఖలాలు కూడా లేవు. ఈ నెలాఖరుకు కానీ, అక్టోబర్ మొదటి వారంలో కానీ రోశయ్య జనసేన పార్టీలో చేరేందుకు లైన్ క్లియర్ అయినట్లు తెలుస్తోంది. ఈ లోగా తన అనుచరులతో సమావేశమై జనసేనలో చేరేందుకు వ్యూహం ఖరారు చేసుకుంటున్నట్లు తెలుస్తోంది.

## స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వామ్యులను చేస్తూ శుభ్రతను మరియు పరిశుభ్రతను పెంపొందించటం, అవగాహన కల్పించే లక్ష్యంతో పాటు, పారిశుధ్య కార్మికుల సంక్షేమ కార్యక్రమాలను , స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలను నిర్వహించటం జరుగుతుందన్నారు. సెప్టెంబరు 17 వ తేదీ నుంచి అక్టోబరు 1వ తేది వరకు పక్షం రోజులు కార్యక్రమాలు నిర్దేశించిన షెడ్యూలు ప్రకారం నిర్వహించాలన్నారు. ప్రతి రోజు ప్రజల భాగస్వామ్యంతో స్వచ్ఛత కార్యక్రమాల నిర్వహణ, అవగాహన కల్పించటం, పరిశుభ్రత లక్ష్యంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించటం, పారిశుధ్య కార్మికుల సంక్షేమం, ఆరోగ్య కార్యక్రమాలు తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. పట్టణాల్లోను, గ్రామాల్లోను అక్టోబరు 17 వ తేది నుంచి నిర్వహించాల్సిన కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ వివరించారు. గుంటూరు నగరపాలక సంస్థతో పాటు, ఎంటీఎంసీ, పొన్నూరు, తెనాలి మున్సిపాల్టీలలో కార్యక్రమాల నిర్వహణను గుంటూరు నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ నోడల్ అధికారి గాను, గ్రామాల్లోను అన్ని పంచాయితీలలో కార్యక్రమాలను జిల్లా పంచాయితీ అధికారి నోడల్ అధికారిగా పర్యవేక్షించాలన్నారు. జిల్లా స్థాయిలో పట్టణాల్లోను, గ్రామీణ ప్రాంతాలోను ఒక మెగా కార్యక్రమం నిర్వహించటానికి అధికారులు ప్రణాళికలు రూపొందించాలన్నారు. సెప్టెంబరు 17వ తేదీన అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, విద్యా సంస్థల్లో స్వచ్ఛత ప్రతిజ్ఞ నిర్వహించాలన్నారు. అదే విధంగా పక్షం రోజుల్లో నిర్దేశించిన థీమ్ లు ప్రకారం మాస్ క్లీనింగ్ కార్యక్రమాలు, దోమల నివారణకు యాంటీ లార్వా కార్యక్రమాలు, మొక్కలు పెంపకం, ప్రభుత్వ కార్యాలయాలు, పార్కులలో పరిశుభ్రత కార్యక్రమాలు, వ్యర్థాల డంప్ లు శుభ్రపరచటం తదితర కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. వీటితో పాటు పారిశుధ్య కార్మికుల సంక్షేమానికి సంబంధించి ప్రభుత్వపరంగా అందించే ప్రయోజనాలు పెండింగ్ లో ఉంటే పరిష్కరించటం, సమగ్ర వైద్య పరీక్షలు నిర్వహించటం, సేఫ్టీ కిట్ లు పంపిణీ, పరిశుభ్రత కార్యక్రమాలపై శిక్షణ తదితర కార్యక్రామలను నిర్వహించాలన్నారు. కార్యక్రమాల్లో ప్రజలతో పాటు, స్వయం సహాయక సంఘాల సభ్యులకు భాగస్వామ్యం కల్పించాలన్నారు. జిల్లాలో పారిశుధ్యం మెరుగుదలలో స్పష్టమైన ఫలితాలు కన్పించేలా స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు సంబంధిత శాఖల అధికారులందరూ సమన్వయంతో నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి పెద్ది రోజా, నగరపాలక సంస్థ అదనపు కమిషనరు రాజ్యలక్ష్మి, డ్వామా పీడీ ఉమాదేవి, డీఆర్డీఏ పీడీ హరిహరనాథ్, సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు మధుసూదన రావు , జిల్లా పంచాయితీ అధికారి శ్రీదేవి, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ మోహనరావు, సమగ్ర శిక్ష ఏపీసీ విజయలక్ష్మి, లీడ్ బ్యాంకు మేనేజరు మహిపాల్ రెడ్డి, డీపీఎం శ్రావణ్ కుమార్, మున్సిపల్ ఆర్ డి కార్యాలయం ఏ.ఓ షాలిని పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పనిచేయటం నా అదృష్టం : ఎమ్మెల్యే గళ్ళా మాధవి

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య, బ్యూరో



ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారి నాయకత్వంలో శాసన సభ్యురాలిగా పనిచేయటం తన అదృష్టమని పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి అన్నారు. "విద్యానగర్ పార్క్ ఫ్రెండ్ సర్కిల్" ఆధ్వర్యంలో శుక్రవారం విజయవాడలోని వరద భాదితులకు 700 దుప్పట్లను తీసుకువెళుతున్న వాహనానికి గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయం వద్ద జండా ఊపి ప్రారంభించారు. పది రోజులపాటు అహో రాత్రులు శ్రమించి విజయవాడ నగరాన్ని యధాస్థితికి తెచ్చిన ఘనత చంద్రబాబుకే దక్కిందని అన్నారు. జగన్ తన శాడిజంతో రాష్ట్రాన్ని అన్ని విధాల సర్వ నాశనం చేసాడని, ప్రజలు కూటమి ప్రభుత్వంపై ఎన్నో ఆశలు పెట్టుకొని గొప్ప విజయాన్ని అందించారని దాన్ని నిలబెట్టుకోవాల్సిన భాధ్యత మనందరిపై ఉందని అన్నారు. చంద్రబాబు పిలుపు మేరకు దేశ విదేశాల్లో ఉన్నవారు కూడా స్పందించి బాధితులను ఆదుకుంటున్నారని అన్నారు. సాటి మనిషి కష్టాల్లో ఉన్నప్పుడు సాయం అందించటం మన బాధ్యతని భావించి సాయం చేస్తున్న ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. బాధితులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న పార్క్ ఫ్రెండ్ సర్కిల్ ను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు, కార్పొరేటర్ కొమ్మినేని కోటేశ్వరరావు, వంకాయలపాటి బలరామయ్య, యడ్లపాటి అశోక్ కుమార్, శివరామకృష్ణయ్య, సతీష్, అప్పారావు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## కొండచరియలు విరిగిపడిన ప్రదేశాన్ని సందర్శించిన డిఎఫ్ఓ



నరసరావుపేట, మేజర్ న్యూస్ : కొండవీడు ఘాట్ రోడ్డు వెంబడి ఇటీవల కొండచరియలు విరిగిపడిన ప్రదేశాన్ని పల్నాడు జిల్లా అటవీశాఖ అధికారి ఎన్.రామచంద్రరావు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కొండవీడు ఘాట్ రోడ్డు వెంబడి కొండచరియలు విరిగిపడిన రాళ్లను ఆర్అండ్బీ శాఖ సమన్వయంతో అటవీశాఖ తొలగిస్తున్నట్లు డీఎఫ్వో తెలిపారు. శనివారం పనులు పూర్తవుతాయని ఆ తర్వాత కొండవీడు నగరవనం సందర్శకులను అనుమతించడంపై నిర్ణయం తీసుకోవడానికి అటవీ అండ్ ఆర్ అండ్ బి అధికారులు పరిస్థితిని సమీక్షిస్తారని చెప్పారు. క్షేత్ర పరిశీలనలో శ్రీ రాజు, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, కొండవీడు, వెంకటేశ్వరరావు, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్ కొండవీడు, కొండవీడు నగరవనం సిబ్బంది పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగుల సేవా సంఘం ఆధ్వర్యంలో అన్నదానం



వినుకొండ, మేజర్ న్యూస్ : స్థానిక నరసరావుపేట రోడ్డులోని విశ్రాంత ఉద్యోగుల సేవా సంఘం వారి ఆధ్వర్యంలో వారి భవన ఆవరణలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి కీ.శే. వెచ్చా సత్యనారాయణ జ్ఞాపకార్థం వారి ధర్మపత్ని గోవిందమ్మ సహకారం అందించారు. భువనగిరి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ గత 14 సంవత్సరాలుగా సేవా సంఘం వారు నిర్వహిస్తున్నటువంటి కార్యక్రమాలను వివరించారు. కార్యక్రమంలో అవ్వారు కోటేశ్వరరావు, సుబ్బయ్య శర్మ, రామలింగేశ్వరరావు, పి నారాయణ రావు, పి రాము,టి.శేషయ్య, గోపీచంద్ బి. పి.ఎస్. సుందర రావు, నాగేంద్రుడు, బాలాజీ సింగ్, దీక్షితులు, శంకరరావు, ఎం.వి శర్మ, కృష్ణమూర్తి, రాఘవయ్య, వెంకటస్వామి, సిహెచ్ రఘు తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు తులసి సీడ్స్ రూ.కోటి విరాళం

గుంటూరు, జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో



ఇటీవల రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాల వలన సంభవించిన వరదల కారణంగా విజయవాడ నగరంలోని పల్లపు ప్రాంతాలు ముంపుకు గురై జనజీవనం స్తంభించిన విషయం అందరకూ తెలిసిందే. పరిస్థితి చక్కదిద్దేందుకు ప్రభుత్వం అన్ని విధాల చర్యలు తీసుకుంటున్నప్పటికీ, తమ వంతు సహాయంగా వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయనిధికి తులసి సీడ్స్ కోటి రూపాయల భారీ విరాళాన్ని ప్రకటించింది. తులసి సీడ్స్ చైర్మన్ తులసి రామచంద్ర ప్రభు, ఆయన కుమారుడు తులసి సీడ్స్ మేనేజింగ్ డైరెక్టర్ తులసి యోగిష్ శుక్రవారం కోటి రూపాయల భారీ విరాళాన్ని చెక్కు రూపంలో ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని స్వయంగా కలిసి అందచేసారు. ఏటుకూరు మాజీ సర్పంచ్ ఉగ్గిరాల సీతారామయ్య తమ వంతు సహాయంగా రూ .రెండు లక్షల ను ముఖ్యమంత్రి సహాయ నిధికి అందజేశారు. అదే విధంగా తులసి గ్రూప్ ఉద్యోగులు తమ ఒకరోజు వేతనం రూ.5,43,000/- లను చెక్కు రూపంలో తులసి గ్రూపు సంస్థలలో ఒకటైన 'డైహార్ట్ డైస్ ప్రైవేట్ లిమిటెడ్' ప్రొడక్షన్ మేనేజర్ పచ్చా వాసుదేవ్ ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధికి అందజేయటం జరిగింది. 2009లో కూడా కర్నూలు వరద బాధితుల సహాయార్థం రూ. 50 లక్షల విరాళాన్ని తులసి సీడ్స్ అందజేసిందని ప్రకృతి వైపరీత్యాలు సంభవించినపుడు తమవంతు సహాయాన్ని అందజేయటానికి తులసి సీడ్స్ ముందుంటుందని తులసి రామచంద్ర ప్రభు తెలియజేశారు.

# అమ్మవారికి పొంగళ్ల సమర్పణ



వినుకొండ మేజర్ న్యూస్ : లోక కళ్యాణార్థం వినుకొండ కుమ్మరి బజార్ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో మహిళ భక్తులు అంకాలమ్మ పోలేరమ్మ లకు పొంగళ్ల సమర్పించి మొక్కులు . తీర్చుకున్నారు. వినుకొండ కుమ్మరి బజార్లో మహిళ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో జరుగుతున్న వినాయక చవితి 15వ వార్షికోత్సవంలో భాగంగా బొజ్జ గణపయ్యకి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వార్షికోత్సవంలో శుక్రవారం భాగంగా రాధాకృష్ణ కోలాటం బృందంతో కోలాట ప్రదర్శించేగా ఈ కోలాటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని కమిటీ సభ్యులు తెలిపారు. ఇందులో భాగంగా శుక్రవారం మహిళా భక్తులచే పెద్ద ఎత్తున అంకాలమ్మ పోలేరమ్మలకు పొంగల్లు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.పొంగళ్ల సమర్పణలో భాగంగా మహిళ భక్తులు గ్రామంలో ఊరేగింపు నిర్వహిస్తు ఆలయాలకు చేరుకున్నారు. లోక కళ్యాణార్థం అమ్మవార్లకు పొంగల్లు సమర్పించడం జరిగిందని కమిటీ సభ్యులు తెలిపారు. పొంగళ్ళు సమర్పించిన మహిళ భక్తులకు టిడిపి యువ నాయకులు యూనిట్ ఇన్చార్జి ఎస్.కె జానీ సాంప్రదాయంగా మహిళ భక్తుల లందరికీ చీరలు అందజేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కాలింగ శ్రీనివాసరావు ముప్పూరి చౌడమ్మ బొంకూరి రోశయ్య పారేళ్ల మల్లికార్జున రావు బొంకురి కోటేశ్వరరావు ఎస్.కె బాండ్ జిడిమల్ల శ్రీనివాసరావు ఫ్రెండ్స్ యూత్ గణేష్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా శరవోదయ వ్రతం



వినుకొండ మేజర్ న్యూస్ : శ్రీ గుంటి ఆంజనేయ స్వామి వారి దేవస్థానం నందు ఆలయ ప్రధాన అర్చకులు నారాయణ ఆనందాచార్యులు ఆధ్వర్యంలో "శరావోదయ వ్రతం" ఘనంగా నిర్వహించారు. బాధ్ర మాసం శుక్రవారం దశమి పూర్వాషాడ నక్షత్ర రవ్వ ద్వారా శరావోదయ వ్రతంలో భాగంగా 500 మంది మహిళల భక్తులు సూర్యోదయం మొదలు సూర్యాస్తమయం వరకు ఒక లక్ష అప్పాలు స్వామి వారి వద్ద మహిళ భక్తులు తయారు చేస్తూ అప్పాలు మాలలుగా స్వామివారికి అలంకరించారు. స్వామివారికి తెల్లవారుజామున నాలుగు గంటల నుండి 24 రకాల పూలతో సహస్రనామార్చన నిర్వహించారు మధ్యాహ్నం ఒంటిగంటకు 1000 మందికి అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు . ప్రత్యేక పూజ కార్యక్రమాలలో ఆలయ కమిటీ చైర్మన్ శ్రీమన్నారాయణ దేవాదాయ శాఖ కార్యనిర్వాహణాధికారి కే హనుమంతరావు, శివ , భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాల స్వీకరించారు.

# గణిత శాస్త్రంపై అవగాహన సదస్సు



వినుకొండ మేజర్ న్యూస్ : పట్టణం లోని వెల్లటూరు రోడ్డు నందు గల గుడ్ షెఫర్డ్ స్కూల్లో డాక్టర్ ఇన్నారెడ్డి గణిత శాస్త్రం పై అవగాహన సదస్సు తమ పాఠశాలలో ఏర్పాటు చేయించి, గణిత శాస్త్ర ప్రాముఖ్యతను గురించి మాట్లాడుతూ మానవ జీవితంలో గణిత శాస్త్రానికి ఒక ప్రాముఖ్యత ఉన్నదని తెలిపారు. అన్ని రకాల శాస్త్రాలలో గణిత శాస్త్రం ముఖ్యమైనదని తెలిపారు. గణిత శాస్త్రం లేకుండా మానవ జీవితమే లేదని తెలిపారు. జీవితం అంటేనే కూడికలు, తీసివేతలు, అంకెలు, గణాంకాలు అని తెలిపారు.అన్ని శాస్త్రాలు గణిత శాస్త్రంతో మిళితమై ఉంటాయని తెలిపారు. గణిత శాస్త్రం ప్రమేయం లేకుండా ఏ శాస్త్రం కూడా లేదని తెలిపారు. ఎవరైతే గణిత శాస్త్రం పై మక్కువ చూపుతారో వారి భవిష్యత్తు బంగారుమయం అవుతుందని తెలిపారు. స్కూల్ ప్రిన్సిపాల్ జి లక్ష్మీ సునీత గారు మాట్లాడుతూ అన్ని సబ్జెక్టులలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నామని ముందుగా గణిత శాస్త్రంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశామని తెలిపారు. గణిత శాస్త్రంలో జామెట్రీ, ట్రిగ్నామెట్రీ,ఆల్జీబ్రా, మెజర్మెంట్స్,ఫ్రాక్షర్స్, నంబర్ సిస్టం లాంటి అంశాలు ఉంటాయని తెలిపారు. వీటిపై సులభతరంగా చేసే పద్ధతులు, విధానాలు ఈ సదస్సులో తెలియజేశామని తెలిపారు. ఈ సదస్సులో సుమారు 30 గణిత నమూనాలు ప్రదర్శించి విద్యార్థులకు అవగాహన కల్పించామని తెలిపారు. గణిత శాస్త్రం ప్రాధాన్యత ప్రాముఖ్యత గురించి తెలియజేస్తూ గణితం పై పట్టు సాధించిన వారు ఏ శాస్త్రం పైన అయినా పట్టు సాధిస్తారని తెలిపారు. సులభంగా మాథ్స్ సాధన చేసే పద్ధతులు తెలిపారు. విద్యార్థులకు ఇలా నమూనాలు ద్వారా ప్రాక్టికల్ గా చూపించడం వలన ఆ సబ్జెక్టుపై ఆసక్తి పెరుగుతుందని, దానిపై భయం పోతుందని, వారు సొంతగా సాధన చేయటానికి ఉపయోగపడతాయని తెలిపారు. ఇలా నమూనాలు ఏర్పాటుచేసిన గణిత శాస్త్ర ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులను అభినందించారు. కార్యక్రమంలో మాథ్స్ టీచర్స్ శ్రీనివాసరావు, లక్ష్మణరావు, యశోదర, నరసింహారావు,నిర్మల, నాగలక్ష్మి లు పాల్గొన్నారు.

# సాక్షిలందరినీ మట్టు పెడుతున్న జగన్ : జీవి



**వినుకొండ, మేజర్ న్యూస్ :** సూత్ర ధారులు దొరకకుండా హత్యలో పాల్గొన్న వారిని, సాక్షులను, సమా చారం తెలిసిన వారిని గొలుసులో లింకులను తెంపినట్లుగా తొలగించు కొంటూ వెళ్లే క్రిమినల్ విధానం, వివేకా కేసులో అమలు చేసుకొంటూ వెళుతున్నారనీ దానికి శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు అన్నారు. నాడు పరిటాల రవి హత్య తరువాత అనుసరించిన విధానం కూడా ఇదే. వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో అనుమానితుడిగా ఉన్న కడప జిల్లా సింహాద్రిపురానికి చెందిన కటికరెడ్డి శ్రీనివాసులరెడ్డి అనుమానాస్పద ఆత్మహత్య. సాక్షిగా ఉన్న గంగాధర్ రెడ్డి అనుమానాస్పద స్థితిలో చనిపోవడం. నలుగురిని చూసినట్లు సాక్ష్యం చెప్పిన వాచ్‌మెన్ రంగన్న ఆరోగ్య పరిస్థితి విషమం అంటూ ఆసుపత్రిలో చేరడం, ఆ విషయం మీడియాలో వచ్చేసరికి అతి కష్టం మీద కోలుకోవడం. వివేకా హత్య జరిగిన రోజు హైదరాబాదు నుండి విమానంలో రాకుండా.. రోడ్డు మార్గం ద్వారా జగన్ వస్తున్న కారు నడిపి, ఆ సమాచారం అంతా విన్న కారు డ్రైవర్ నారాయణ మరణం. ఆ రోజు ఉదయమే ఏడుస్తూ తలబాదుకొంటూ వివేకా ఇంటి బయటకు వచ్చి, తరువాత సీబీఐకి వాంగ్మూలం ఇచ్చిన డాక్టర్ ఇసి గంగిరెడ్డి హైదరాబాదులో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో మరణం. సాక్ష్యాలు చెరిపేసిన ఘటనలో వాంగ్మూలం ఇచ్చిన అభిషేక్ రెడ్డి ప్రస్తుతం ఆసుపత్రిలో అప్రూవర్ అయిన దస్తగిరి మీద కేసులు పెట్టి జైల్లోనే చంపేస్తామనే బెదిరింపులు. కేసు పెట్టి పోరాడుతున్న వివేకా కూతురికి ఫోన్ల ద్వారా, సోషల్‌మీడియా ద్వారా చంపేస్తామనే బెదిరింపులు. తనకు ప్రాణహాని వుందని కడప ఎస్పీ నుండి నేటి హెూం మినిస్టర్ వరకు ఆమె విన్నపాలు. వివేకా హత్య కేసును విచారించిన సీబీఐ అధికారి రాంసింగ్ మీదే కేసు నమోదు చెయ్యడం. ఘటనలన్నీ చూస్తుంటే చెయిన్–లింక్ ఫెనామెనన్ పద్ధతిలో డెడ్లీ సైకిల్ ఆఫ్ ఎవిడెన్స్ ఎలిమినేషన్‌కు పాల్పడు తున్నట్లున్నారు అని వైకాపా సూత్ర ధారులు అని వారు దుయ్యబట్టారు.

## కొండలరాయునిపాలెంలో పౌష్టికాహారోత్సవాలు



**నూజెండ్ల, మేజర్ న్యూస్ :** పౌష్టికాహారం తోనే సంపూర్ణ ఆరోగ్యం అని నూజెండ్ల మండలంలోని కొండలరాయునిపాలెం అంగన్వాడీ కేంద్రం నందు ఐసిడిఎస్ సిడిపిఓ ఎం.అనురాధ ఆధ్వర్యంలో సూపర్వైజర్ ఏ.శివ నాగలక్ష్మి మరియు స్కూల్ హెచ్ ఎం సి టీచర్స్ సమక్షంలో తల్లులకు పౌష్టికాహారం గురించి తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఎలా పొందాలో వివరించారు. ఈ కార్యక్రమమునకు పువ్వాడ పంచాయతీలోని అంగన్వాడీ కార్యకర్త లందరూ పాల్గొన్నారు.

## తల్లిపాలలో ఔషధ గుణాలు



**నూజెండ్ల మేజర్ న్యూస్ :** పుట్టినరోజు గంటలోపే తల్లి పాలు తాగిస్తే రోగ నిరోధక శక్తి పెరుగుతుందని బిడ్డకు తల్లిపాలు చేస్తామని తప్పనిసరిగా బిడ్డలకు పాలు తాగించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎం.నాగరాజుకుమారి తెలిపారు. మండలంలోని లింగముక్కపల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రం–1లో ఐసిడిఎస్ సిడిపిఓ ఎం.అనురాధ ఆధ్వర్యంలో పౌష్టికాహార మాసోత్సవాల్లో భాగంగా తల్లిపాలు పౌష్టికాహారంపై బాలింతలు, గర్భవతులకు అవగాహన కార్యక్రమం జరిగింది. సందర్భంగా సూపర్‌వైజర్ మాట్లాడుతూ టైఫాయిడ్ కామెర్లు తదితర వ్యాధులను నిర్మూలించే ఔషధ గుణాలు తల్లిపాలలో ఉన్నాయని ఉన్నాయని, బిడ్డ బరువు పెరిగేందుకు, ఆరోగ్యంగా ఉండేందుకు తల్లిపాలు దోహదపడతాయని తెలిపారు. తల్లి ఒడిలో వేడి బిడ్డకు చేరి వ్యాధులు దరిచేరకుండా రక్షణ కల్పిస్తుందన్నారు. కేంద్రాల్లో గర్భిణీలు బాలింతలు అందించే పౌష్టికాహారం పై వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ బి. ఈశ్వరమ్మ, పి.అచ్చమ్మ, ఆయాలు, పిల్లల తల్లులు, గర్భిణీలు పాల్గొన్నారు.

## విశ్వ సాయి లో గణనాథునీ ఊరేగింపు



**వినుకొండ మేజర్ న్యూస్ :** విశ్వ సాయి జూనియర్ కళాశాలలో స్థాపించిన వినాయకులకు ఊరేగింపు కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. మొదటగా మహిళా జూనియర్ కళాశాలలో స్థాపించిన వరసిద్ధి వినాయక స్వామి వారి ఊరేగింపు ప్రారంభమైంది. కార్యక్రమంలో విద్యార్థినిలు కోలాటం నృత్యాలతో భజనలతో ఆదర్శవంతమైన టువంటి ఊరేగింపు మహెూత్సవాన్ని చక్కగా నిర్వహించడం జరిగింది తదుపరి లాయర్స్ స్ట్రీట్ నందు గల విశ్వ సాయి జూనియర్ కాలేజ్ క్యాంపస్ నందు గల వినాయకుడు ఊరేగింపు విద్యార్థులచే విశేషం నృత్యాలతో భజనలతో కోలాహలంగా జరిగింది కళాశాలలో స్థాపించిన వరసిద్ధి వినాయకుని లడ్డూలను వేలంపాట వేయగా బూదాటి రమేష్ 15వేల రూపాయలతో మహా లడ్డు వేలం పాటలో కైవసం చేసుకోవడం జరిగింది .కార్యక్రమంలో విద్యార్థులు , తల్లిదండ్రులు అధ్యాపకులు కార్యాలయ సిబ్బంది , పుర ప్రముఖులు పాల్గొనీ, ఈ వినాయక ఉత్సవాల ద్వారా విద్యార్థులకు చదువుతోపాటు సంస్కారవంతమైనటువంటి ఎన్నో విషయాలు తెలుసుకునేందుకు అవకాశం కలిగిందని కళాశాల డైరెక్టర్ డాక్టర్ యడవల్లి శ్రీనివాస్ శర్మ ప్రిన్సిపాల్ శ్రీవల్లి పావనీయులు తెలియజేశారు. ఉత్సవ నిర్వహణలో బాధ్యతలు పంచుకోవడం వల్ల సమాజంలో ఎలా మెలగాలి అందరూ కలిసికట్టుగా ఎలా జీవించాలి అనే విషయాన్ని విద్యార్థులు తెలుసుకోవడం జరుగుతుందని దీనివల్ల చదువులో ఇంకా మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఇలాంటి కార్యక్రమాలు సహకరిస్తాయని విద్యార్థులలో స్నేహభావం పెంపొందుతుందని కళాశాల డైరెక్టర్ తెలియజేశారు.

## నాగులవరంలో పౌష్టికాహార మాసోత్సవాలు




**వినుకొండ, మేజర్ న్యూస్ :** ప్రాజెక్టు పరిధిలోని నాగులవరం అంగన్‌వాడీ స్కూల్‌లో ఘనంగా పౌష్టికాహార మాసోత్సవాలు జరిపారు . కార్యక్రమానికి సూపర్వైజర్ కే శ్రీలత అధ్యక్షత వహించారు ఆమె మాట్లాడుతూ పౌష్టికాహారంతో రక్తహీనతను నివారించవచ్చని ముఖ్యంగా గర్భిణీలకు బాలింతలకు ఎదిగే పిల్లలకు ప్రభుత్వము పౌష్టికాహారాన్ని అందజేస్తుందని మధ్యాహ్న భోజన పథకం ద్వారా పౌష్టికాహారాన్ని అందజేస్తున్నారని దీనివల్ల పిల్లలు మహిళలు రక్తహీనత లోప పోషణను నివారించవచ్చు తల్లిదండ్రులు చిన్నపిల్లల ఆరోగ్య పట్ల ప్రత్యేక దృష్టి కనపరచాలని తెలిపారు పుట్టిన పిల్లలలో డబ్బా పాలు కాకుండా తల్లిపాలు మాత్రమే ఇవ్వాలి పోషకాలు కలిగిన ఆహారాన్ని తీసుకోవడం వల్ల అనారోగ్యం పాలు గురికాకుండా ఆరోగ్యంగా ఉంటారని ఆరోగ్యమే మహాభాగ్యము అని తెలియజేశారు అందరూ కూడా మాంసాకృత్తులు చిరుధాన్యాలు ఆకుకూరలు కూరగాయలు పండ్లు తీసుకొని ప్రతి ఒక్కరు ఆరోగ్యం కాపాడుకోవాలని అనంతరం వ్యక్తిగత శుభ్రత పై అవగాహన కల్పించారు, అనంతరం సైకిల్ ర్యాలీ నిర్వహించారు బాలింత దర్శనాలు చేశారు తల్లిపాల గురించి అవగాహన కల్పించారు .కార్యక్రమంలో ఏఎన్ఎం ఆశ కార్యకర్తల మాట్లాడుతూ తల్లులు గర్భవతులు మరియు అంగన్వాడీ టీచర్లు, శ్రీదేవి విజయలక్ష్మి జ్యోతి తదితరులు కార్యక్రమాలలో పాల్గొన్నారు.

## విజయవాడ వరద బాధితులకు అండగా గుంటూరు పశ్చిమ ప్రజలు : ఎమ్మెల్యే గళ్ళా మాధవి

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో



విజయవాడ వరద బాధితులకు మొదటి నుండి అండగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ప్రజలు నిలబడ్డారనీ అత్యధిక విరాళాలు మొదలుకొని, భారీగా నిత్యవసర సరుకుల వరకు ఇచ్చారని, మున్ముందు ఇదే స్ఫూర్తినీ ప్రజలు కొనసాగించాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి కోరారు. శుక్రవారం 35వ డివిజన్ పట్టాభిపురం మెయిన్ రోడ్డు నందు శ్రీ అయ్యప్ప భక్త బృందం వారి ఆధ్వర్యంలో వరద ప్రభావిత ప్రాంత వాసులకు అందజేసే నిత్యవసర సరుకులు వాహనాన్ని ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ ఆపత్కాలంలో విజయవాడ వరద బాధితులకు గుంటూరు పశ్చిమ నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున రాజకీయ నేతలు, స్వచ్ఛంద సంస్థలు పెద్దఎత్తున ముందుకు రావటం అభినందనీయం అని, ఆధ్యాత్మిక సేవలతో పాటు సామాజిక సేవలు అందించటానికి ముందుకు వచ్చిన శ్రీ అయ్యప్ప భక్త బృందం వారిని ఎమ్మెల్యే గళ్ళా మాధవి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఈరంటి వరప్రసాద్,నిరంజన్,రాం బాబు,మాధవ రావు మరియు అయ్యప్ప భక్త బృందం వారు పాల్గొన్నారు.

## పత్తి పంటలో గులాబీ రంగు పురుగు ఉధృతి నివారణ



**మాచవరం, మేజర్ న్యూస్ :** మాచవరం మండలంలోని పిల్లుట్ల గ్రామంలో పత్తి పంటను సహాయ వ్యవసాయ సంచాలకులు బి. శ్రీకృష్ణదేవరాయలు, పరిశీలించి రైతులకు సూచనలను ఇవ్వడం జరిగింది. ఏ. డి. ఏ శ్రీకృష్ణదేవరాయలు రైతులకు సూచనలు తెలియజేస్తూ ప్రస్తుతం పత్తి పంటలో గులాబీ రంగు పురుగు ఉధృతిని తెలుసుకోవటానికి లింగాకర్షక బుట్టలను రైతులు ఎకరానికి 4 నుంచి 8 వరకు ఏర్పాటు చేసుకొని ప్రతిరోజు గమనించినట్లయితే రెక్కల పురుగులు 8–10 ఉన్నట్లయితే పురుగుమందుల పిచికారికి చేయవలేను. పత్తి పంట కాలంలో వేప నూనెను 2 సార్లు ఇతర మందులతో కలిపి పిచికారి చేసుకోవాలని తెలిపారు. పత్తి పంటలో పోషకాల లోపం ఉండటం వలన ఫార్ములా 4 ను పిచికారి చేయవలెనని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె. రామమ్మ, వ్యవసాయ సహాయకులు నరసింహ నాయక్, గ్రామ రైతులు బి.శ్రీను, బి.ముక్కంటి, మల్లవోలు రాజా సాహెబ్, కే.సాంబ శివరావు పాల్గొన్నారు.

## అంకితభావంతో పనిచేసే వారికే గుర్తింపు



**శావల్యాపురం, మేజర్ న్యూస్ :** ఏ వృత్తిలోనైనా అంకితభావంతో పనిచేసే వారికి సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందని బొగ్గరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్. వీరప్పయ్య అన్నారు. స్థానిక కృష్ణవేటి డిగ్రీ కాలేజీలో సఫల కోచింగ్ సెంటర్ ఆధ్వర్యంలో శావల్యాపురం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల (౦2) ఉపాధ్యాయులైన కే. శ్రీనివాసరాజు ని ఉత్తమ ఉపాధ్యాయుడి అవార్డు పొందిన సందర్భంగా ఘనంగా సత్కరించారు. ఈ ఈ సందర్భంగా వీరప్పయ్య మాట్లాడుతూ యన్.యమ్.యమ్. యస్., పదోతరగతి, ఇంటర్మీడియట్ కోర్సులలో గణితంలో తన దైన శైలిలో బోధిస్తూ విద్యార్థుల అభిమానాన్ని చూరగొన్నారని, స్కూల్ సమయం అయిపోయిన తర్వాత కూడ అదనంగా మరో రెండు గంటలు ట్యూషన్ చెబుతూ తన సేవలను కొనసాగిస్తున్నారని వారన్నారు. కార్యక్రమాలో కళాశాల కరస్పాం డెంట్ పి. సీతారాం, ప్రిన్సిపాల్. యోగి, అధ్యాపకులు జి. చినగోవిందు, కే.ప్రసాద్‌బాబు, టి.శ్రీనివాసరావు, ఎల్.అంజిరెడ్డి, యల్. రామాంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సాంకేతికతను అందిపుచ్చుకోవాలి : గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే మాధవి

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో



ప్రపంచవ్యాప్తంగా సాంకేతికత పెరిగిపోతున్నదని, ప్రపంచంతో పోటీగా మన విద్యార్థులు కూడా సాంకేతికతను అందిపుచ్చుకోవాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి కోరారు. శుక్రవారం 32వ డివిజన్ శారదానికేతన్ స్కూల్ నందు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో డిజిటల్ క్లాసెస్ కొరకు ఎల్ఈడి టీవీలు అందజేసే కార్యక్రమానికి ఎమ్మెల్యే గళ్ళా మాధవి ముఖ్య అతిథిగా హాజరయ్యి, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యారులు అందరూ కష్టపడి బాగా చదువుకోవాలని, మన జీవితాల్లో వెలుగులు నిండాలి అంటే ఒక విద్యతోనే సాధ్యమని గళ్ళా మాధవి తెలిపారు. ఇప్పుడు మొత్తం డిజిటల్ మారిపోయిందని,రాబోయే కాలం మొత్తం డిజిటల్ యుగంగా మారిపోతుందన్న దాంట్లో ఏటువంటి సందేహం లేదని, వీటికి అనుగుణంగా మన విద్యార్థుల కోసం మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో డిజిటల్ క్లాసెస్ కొరకు ఎల్ఈడి టీవీలు అందజేయటం అభినందనీయమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొమ్మాలపాటి శ్రీనివాసరావు,అయినవోలు బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## నా 45 ఏళ్ళ రాజకీయ చరిత్రలో జగన్ లాంటి సీఎంను చూడలేదు: యాగంటి మల్లిఖార్జునరావు



**మాచర్ల మేజర్ న్యూస్ :** నా 45 ఏళ్ళ చరిత్రలో అధికారం ఇచ్చిన ప్రజలపై కక్ష సాధింపు ధోరణితో వ్యవరించిన సీఎం ను ఒక్క జగన్ నే చూశానని మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లిఖార్జున రావు అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లా డుతూ అధికారం దక్కలేదనే అక్కసుతోనే మాజీ సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజలపై కక్షగట్టి పగ తీర్చుకునేలా ప్రకాశం బ్యారేజీని బోట్లతో ఢీ కొట్టించి కూల్చేందుకు కుట్రపన్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.వృద్ధాప్య వయసులో కూడా తన ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారగణంతో వరద బాధితులను ఆదుకున్నారని అన్నారు. లక్షలాదిమందిని జల సమాధి చేసేందుకు 50 టన్నుల బరువైన 3 బోట్లను వరద నీటిలో వదిలి బ్యారేజీని కూల్చేందుకు కుట్ర పన్నిన జగన్ ఆలోచన దుర్మార్గం అని అన్నారు. మచ్చలేని చంద్రబాబుపై బురదజల్లేందుకు జగన్ ఎన్ని ప్రయత్నాలు చేసినా ప్రజలు నమ్మరన్నారు. జగన్ ఐదేళ్ల పాలనలో ఏ ఒక్క ప్రాజెక్టు కూడా పురోగతి చెందలేదన్నారు. అప్పటి చంద్రబాబు ప్రభుత్వంలో బుడమేరు కాలువ మరమ్మత్తులకు కోట్లాది రూపాయల నిధులు కేటాయిస్తే, ఆ టెండర్లను జగన్ ఎందుకు రద్దు చేశాడో సమాధానం చెప్పాలన్నారు. భారీ వరద ఉద్ధృతికి కారణమైన బుడమేరు కాలువ పూడికతీత పనులు చేపట్టక పోవడం జగన్ తప్పిదమేనన్నారు. ఉద్దేశపూర్వకంగానే బోట్లను వరదనీటిలో వదిలారని అధికారుల విచారణలో తేటతెల్లమైందన్నారు. అప్పుడు బాబాయ్‌ని చంపి గుండెపోటుగా చూపించారని, ఇప్పుడు బ్యారేజీని బోట్లతో ఢీకొట్టించి ప్రమాదంగా చిత్రీకరించడం జగన్ కు అలవాటుగా మారిందన్నారు. భారీ విపత్తుతో విజయవాడ ప్రజలంతా అల్లాడుతుంటే ప్రభుత్వానికి సహకరించి ప్రజలను ఆదుకోవాల్సిన జగన్,వంద తప్పులు చేసి జైళ్ళపాలైన తన పార్టీ నేతల వద్దకు వెళ్లి వస్తున్నారన్నారు. ప్రజాక్షేమం కోసం పాటుపడుతున్న సీఎం చంద్రబాబుపై విమర్శలు చేయడం హేయమన్నారు. ఇప్పటికైనా జగన్ ధోరణి మార్చుకోవాలన్నారు. ఐదేళ్ల జగన్ పాలనలో రాష్ట్ర ప్రజలంతా నరకం చూసారని, జగన్ చేసే కుట్ర రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. ప్రజలకు కావలసింది స్వేచ్ఛ,క్షేమం, సంక్షేమం, అభివృద్ధి అని, అది సీఎం చంద్రబాబు తోనే సాధ్యమని ప్రజలు నమ్మి విశ్వాసంతో ఉన్నారన్నారు. ప్రజాస్వామ్యంలో కుట్ర, కక్ష సాధింపు రాజకీయాలకు తావుండదని, విషయాన్ని జగన్ తెలుసుసుకోవాలని హితవు పలికారు.

## నేడు మాచవరంలో విద్యుత్ సరఫరా నిలిపివేత..

**మాచవరం, మేజర్ న్యూస్ :** మాచవరం 33కేవి లైను,11కేవి లైను,మరియు సబ్ స్టేషన్ మరమ్మతులు కారణంగా మాచవరం మండల పరిధిలోని అన్ని గ్రామాలకు ఉదయం 9:00 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయ బడు తుందని , అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కే పెద్ద మస్తాన్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సంస్థ కు సహకరించాలని ఆయన కోరారు.

## కస్తూర్బాలో ఎలుకల కలకలం : స్పందించి పరిశీలించిన ఆర్డిఓ

**రెంటచింతల, మేజర్ న్యూస్ :** మండలంలోని మిట్టగుడిపాడు గ్రామ సమీపాన ఉన్న కస్తూర్బా విద్యాలయంలోని బాలికల కష్టాలను శుక్రవారం ఆర్డిఓ రమాకాంత్ రెడ్డి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కస్తూర్బాలో గత నెలలుగా ఎలుకలు విద్యార్థినులను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. రాత్రి, పగలు తేడా లేకుండా గదుల్లోకి వచ్చి విద్యార్థులను కొరుకుతున్నాయి. ఇప్పటికే విద్యనభ్యసిస్తున్న 9 ,10 తరగతులకు చెందిన 14 మంది బాలికలపై ఎలుకలు దాడి చేసి గాయపరిచాయి. విద్యార్థులను ఎలుకల కరిచిన ఘటనపై తల్లిదండ్రులు ఆందోళన



చెందారు. గదుల్లో చెత్తాచెదారం ఉండడంతోనే ఎలుకలు సంచరిస్తున్నాయని విద్యార్థినులు తెలుపుతున్నారు. ఈ నేపథ్యంలో సమాచారం అందుకున్న ఆర్డిఓ రమాకాంత్ రెడ్డి శుక్రవారం ఉదయం కస్తూర్బా విద్యాలయానికి వెళ్లి తనిఖీ చేశారు. విద్యాలయంలో అపరిశుభ్రతపై, ఎలుకల సంచారంతో విద్యార్థినుల గాయాలను పరిశీలించి ప్రిన్సిపల్ రాజకుమారి పై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యాలయంలో నీటి నిల్వలు ఉండటంపై ఆగ్రహించిన ఆర్డిఓ నీటి నిల్వలతో దోమలు వ్యాప్తి చెంది విద్యార్థినుల ఆరోగ్యంపై ప్రభావం చూపదా అంటూ నిలదీశారు. పాఠశాల నిర్వహణ తీరు ఏమాత్రం బాగోలేదని హెచ్చరించారు. ఉన్నతాధికారులకు నివేదిక పంపి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పరిశీలనలో ఆర్డిఓ వెంట తహసీల్దార్ కరుణ్ కుమార్, స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు కృష్ణారెడ్డి, డీఎంహెచ్వో పద్మ, ఆర్ఐ కాంతారావు, వీఆర్వో వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

## సీతారాం ఏచూరిని కోల్పోవడం దురదృష్టకరం : సిపిఐ, సిపిఎం

**వినుకొండ మేజర్ న్యూస్ :** భారత రాజకీయాల్లో మతోన్మాదులను ఎదుర్కొని పోరాడాల్స సమయంలో భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరిని కోల్పోవడం దురదృష్టకరమని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కే హనుమంత్ రెడ్డి, సిపిఐ జిల్లా ఏరియా కార్యదర్శి మారుతీ వరప్రసాద్ లు అన్నారు. సీతా రామ్ ఏచూరి సంతాప సభ ఆ పార్టీ వినుకొండ పట్టణ కార్యదర్శి బొంకూరి వెంకటేశ్వర్లు అధ్యక్షతన శు



క్రవారం జరిగింది. ముందుగా ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి సీతారం ఏచూరి కమ్యూనిస్టు భావాలను పుణికిపుచ్చు కున్నారని అన్నారు. సైద్ధాంతికంగా, విలువలతో కూడిన రాజకీయాలను ఆయన నడిపారని అన్నారు. రాజ్యసభలో ఆయన అనేకసార్లు ప్రసంగాలు చేశారని రాష్ట్రపతి ప్రసంగాలకు కూడా సవరణలు చేసిన సందర్భాలు ఉన్నాయి అన్నారు. మారిన రాజకీయ పరిస్థితుల్లో దేశంలో మతోన్వాద రాజకీయం నడుస్తుందని గ్రహించిన ఏచూరి 2024 ఎన్నికల్లో బిజెపికి వ్యతిరేకంగా ఇండియా కూటమి ని కూడగట్టడంలో ప్రముఖ పాత్ర పోషించారని చెప్పారు. ఏచూరి కి ఘనమైన నివాళి ఇవ్వడం అంటే కమ్యూనిస్టు పార్టీలోని నాయకులందరూ మతోన్మాద రాజకీయాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. సభలో కే శివరామకృష్ణ, నవీన్ కుమార్, ఆశీర్వాదం, రంజాన్ బీ, కరిముల్లా పాల్గొన్నారు.

## జల జీవన్ మిషన్ పథకంతో ప్రతి ఇంటికి మంచినీరు సర్పంచ్ నరేష్

**మాచవరం, మేజర్ న్యూస్ :** జల జీవన మిషన్ పథకం ద్వారా గ్రామీణ గృహాలకు త్రాగునీరు అందించాలని లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు మాచవరం మేజర్ గ్రామపంచా యతీ సర్పంచ్ రాగిడి నరేష్ పేర్కొన్నారు. మాచవరం మేజర్ పంచాయతీలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాలనీలో జల జీవన్ మిషన్ పథకం పనులను ఆయన పరిశీలించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాలనీలోని రామాలయం దగ్గర ట్యాంకి పరిసర పైపులైను నూతన పైపులతో వెల్డింగు పెట్టించి నిర్మాణ పనులను చేయించారు. ప్రతి కుటుంబానికి సురక్షిత మంచినీరు అందించాలని సంకల్పంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జలజీవన్ మిషన్ పథకాన్ని ప్రతిష్టాత్మకంగా చేపడుతుందన్నారు. ఇందులో భాగంగా ఇంటింటికి కుళాయి కనెక్షన్ ఇవ్వటం జరుగుతుందన్నారు. శుక్రవారం మాచవరం గ్రామంలోని అంతట దోమల మందు పాకింగ్ కార్యక్రమం నిర్వహించారు. బజార్ బజారున, సైడ్ కాలువ వెంట దోమల మందు పిచికారి చేయటం జరిగిందన్నారు. గ్రామంలోని సమస్యలను వెంటనే పరిష్కారం



చేయటంతో పాటు, సంక్షేమ పథకాలు గ్రామంలోఅందరికీ అందే విధంగా కృషి చేస్తున్న సర్పంచ్, మాజీ సైనికులు రాగిడి నరేష్ ప్రజల ప్రశంసాలు పొందుతున్నారు.

## వక్ఫ్ బోర్డు నిర్వీర్యానికే చట్ట సవరణలు : తుమ్మకోట ముస్లిం జమాత్

**రెంటచింతల, మేజర్ న్యూస్ :** వక్ఫ్ బోర్డును నిర్వీర్యం చేయాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం చట్ట సవరణకు ప్రతిపాదించి లోకసభలో బిల్లు ప్రవేశపెట్టిందని తుమ్మకోట ఆలంగీర్ మసీద్ ముస్లిం జమాత్ పెద్దలు ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్ చట్ట సవరణను వ్యతిరేకిస్తూ శుక్రవారం తుమ్మకోటలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. వక్ఫ్ బోర్డుకు అన్యాయం చేయడానికే కేంద్రం సవరణ బిల్లును తీసుకు వస్తున్నదని, అందుకు జాయింట్ పార్లమెంటరీ కమిటీని నియమించిందన్నారు. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుతో ముస్లింలకు తీవ్ర నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ మూడోసారి అధికారంలోకి వచ్చిన



తర్వాత ముస్లిం మైనార్టీలపై దాడులు కొనసాగుతున్నా యన్నారు. అందులో భాగంగానే 1995 వక్ఫ్ యాక్ట్‌లో 40 సవరణలను కేంద్రం ప్రతిపాదించి ందని, సవరణలు దుర్మార్గమైనవని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా 9.4 లక్షల ఎకరాలు భూములు కలిగిన మూడవ అతిపెద్ద సంస్థగా వక్ఫ్ బోర్డు ఉందన్నారు. ముస్లిం మైనార్టీల ఆర్థిక, విద్య, ఉపాధి, సామాజిక అభివృద్ధి, భావితరాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ధార్మిక కార్యక్రమాల కోసం దూరదృష్టితో పూర్వీకులు తమ ఆస్తులను వక్ఫ్ చేశారన్నారు. ఆ భూములను రక్షించి మైనారిటీలను అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందాలనే వక్ఫ్ ఉద్దేశాన్ని నిర్వర్తించడంలో ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదన్నారు. వక్ఫ్ చట్ట సవరణ బిల్లు ముస్లిం మైనార్టీలకు వక్ఫ్ ఆస్తులపై ఎలాంటి హక్కు లేకుండా చేస్తుందన్నారు. దర్గాలు, మసీదులు, పీర్ల సావడి తదితర వాటిపై వారసులకు, నిర్వహణ కమిటీలకు ఎలాంటి హక్కు లేకుండా వారి ఆస్తులను లాగేసుకోవటానికి చేస్తున్న చట్టం తప్ప మరొకటి కాదన్నారు. చట్టాల మార్పు పేరుతో కబ్జాలతో ముస్లింల అభివృద్ధికై వక్ఫ్ చేయబడ్డ ఆస్తులు, భూములు కనుమరుగయ్యే ప్రమాదం ఉంచి ఉందన్నారు. ముస్లింల హక్కును హరించే వక్ఫ్ లా1995 సవరణ బిల్లును అన్ని రాజకీయ పక్షాలు వ్యతిరేకించాలని వారు కోరారు. సమావేశంలో పఠాన్ జాన్ మీరా, మౌలానా ఖాసిం, పఠాన్ సిలార్ ఖాన్, నబిష, షేక్ జాన్, షేక్ సత్తార్, సుభాని, షేక్ యాసిన్, రుసుందర్ జాన్ తదితర ముస్లిం నేతలు పాల్గొన్నారు.

# ముంపు పొలాలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు

**పెదకూరపాడు మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన పెదకూరపాడు గ్రామంలో శుక్రవారం ముంపు పొలాలను డిపిఎం కే అమల కుమారి మరియు మండల వ్యవసాయ అధికారి శాంతిలు వ్యవసాయ సిబ్బందితో కలిసి పరిశీలించారు. వారి పరిశీలనలో పీఎండిఎస్ అనగా ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ 30 రకాల విత్తనాలు ప్రధాన పంటకు ముందుగా వేసి పొలంలో కలియదున్ని తదుపరి ప్రధాన పంట విత్తుకున్న ప్రకృతి వ్యవసాయ ప్రత్తి పొలాలు మరియు అలాగే పిఎండి ఎస్ వేయకుండా రసాయనాలు, ఎరువులు వేసి నా ప్రతి పంటలను పరిశీలించినప్పుడు ఈ వరదకు గురైన పొలాలలో 70 రోజుల



వయసున్నటువంటి ఒకే రోజులో విత్తిన ప్రత్తి పరిశీలించి నప్పుడు ప్రకృతి వ్యవసాయ ప్రతి ఆరోగ్యంగా ఉన్నట్లు గమనించడమైనది. మొక్క ఎత్తు 95 సెంటీమీటర్ల ఉండగా పిఎండిఎస్ వేయని పొలంలో 65 సెంటీమీటర్లు మాత్రమే ఉన్నది. అలాగే ప్రకృతి వ్యవసాయ పొలంలో 20 క్యూబిక్ సెంటీమీటర్స్ విస్తీర్ణంలో 15 వానపాముల గమనించగా పిఎండిఎస్ వేను పొలంలో ఆరు వానపాములు మాత్రమే గమనించ డమైనది , నీరు ఇంకిపోయే స్వభావం కూడా పీఎండిఎస్ వేసిన పొలంలో అరగంటలో పోసిన నీరు మొత్తం ఇంకిపోగా అదే వేయని పొలంలో నీరు ఏమాత్రం యినిగ కుండా ఒక గంట అయినా అలాగే నిలబడి ఉండటం పరిశీలించారు. కావున ప్రకృతి వ్యవసాయ పొలాలను పరిశీలించి రైతులందరూ కూడా ఈ విధానంలో పంటలు పండించు కోవడం వల్ల తక్కువ ఖర్చుతో ఆరోగ్య వంతమైన పంటలు పండించడమే కాకుండా నేల స్వభావాన్ని కూడా మెరుగుపరుచు కోవచ్చని డీపీఎం కే అమలకుమారి తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో పెదకూరపాడు మండల వ్యవసాయ అధికారి ఐ శాంతి. రైతు సాధికార సంస్థ కార్యాలయము గుంటూరు నుంచి వచ్చిన టి పి పి రవిచంద్ర, ఎన్ ఎఫ్ ఏ సైదయ్య, మెంటార్ లక్ష్మీ శివ జ్యోతి, యూనిట్ ఇంచార్జ్ అమూల్య, ఏఈఓ శేషు బాబు, ఐ సి ఆర్ పి లు తదితరులు పాల్గొన్నారు.

# గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి నారా లోకేష్

**మంగళగిరి, మేజర్ న్యూస్ :** గణేశుడి నవరాత్రి మహోత్సవాలను రాష్ట్ర ప్రజలు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరుపుకుంటున్నారు. ఊరు వాడల్లో గణనాథుడి మండపాలను ఏర్పాటుచేసి పూజలు నిర్వహిస్తు న్నారు. మంగళగిరి పట్టణంలో వివిధ ప్రాంతాల్లో ఏర్పాటుచేసిన వినాయక మండపాలను విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ దర్శించుకున్నారు. మండపాల్లో వివిధ రూపాల్లో కొలువుదీరిన గణనాథుడ్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండప నిర్వాహకులు, కూటమి నేతలు మంత్రి నారా లోకేష్ కు ఘన ంగా స్వాగతం పలికారు. మంగళగిరి పట్టణం మెయిన్ బజార్ లో ఆర్యవైశ్య సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేశుడి



మండపాన్ని మంత్రి దర్శించుకున్నారు. రూ. 2.3 కోట్ల విలువైన నోట్లతో అలంకరించిన గణేశుడికి లోకేశ్ పూజలు నిర్వహిం చారు. గణలక్ష్మి, గణనాథుడికి తొలి హారతి ఇచ్చారు. అనంతరం సీతారామ కోవెలలో ఛత్రపతి శివాజీ యూత్ నేతృత్వంలో ఏర్పాటుచేసిన వినాయకుడి మండపాన్ని దర్శించు కున్నారు. సత్తెనపల్లి సుబ్బయ్య సెంటర్, జీఆర్ స్కూల్ సెంటర్ లో ఏర్పాటు చేసిన చేనేత వినాయకుడి విగ్రహం, 25వ వార్డు, తాడేపల్లి బైపాస్ నారా లోకేష్ క్రీడా మైదానంలో ఏర్పాటుచేసిన గణేశుడి మండపాలను మంత్రి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. విఘ్నాలు తొలగి రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఈ సందర్భంగా మంత్రి ఆకాంక్షించారు. మంత్రి నారా లోకేష్ రాకను పురస్కరించుకుని కార్యకర్తలు, ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు. అనంతరం వారితో కలిసి ఫోటోలు దిగారు.

## అనధిక విద్యుత్ వాడకం దారులపై కొరడా

**తెనాలి, మేజర్ న్యూస్ :** విద్యుత్ విజిలెన్స్ ఇంజనీర్లు జరిపిన దాడులలో,5086 సర్వీసు దారులపై రు.11,26,000/- అపరాధ రుసుము వసూలు. గుంటూరు విజిలెన్సు, ఈఈ :కె. వి.యల్. ఎస్.మూర్తి ఆదేశాల మేర, తెనాలి విద్యుత్ ఈ ఈ చిరంజీవి, డిప్యూటీ ఈఈ బి.అశోక్ కుమార్,ఏఈ వసంతరావు ఇతర విద్యుత్ అధికారులు 63బృందాలుగా ఎర్పడి ఎలక్ట్రికల్ లోని కనెక్షన్స్ అక్రమాలపై శుక్రవారం దాడి చెసి 11,26,000 పెనాల్టీ విధించినారు. అలాగేరెపు శనివారం విద్యుత్ లైన్ల మరమత్తుల దృష్ట్యా ఉదయం 8గం?నుండి మధ్యాహ్నం 2గం?వరకు తెనాలి టౌన్ మరియు గ్రామీణ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడునని డిప్యూటీ ఈఈ, బి.అశోక్ కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు,

# నర్సులకు న్యాయం చేయాలి



**గుంటూరు మెడికల్, మేజర్ న్యూస్ :** గత 20 సంవత్సరాలుగా కాంట్రాక్ట్ లో పనిచేస్తున్న స్టాఫ్ నర్స్ లను రెగ్యులర్ చేయకుండా జీవో నెంబర్ 115 ద్వారా ఏఎన్ఎం గ్రేడ్ 111 నుంచి జీఎన్ఎం కోర్స్ రెండు సంవత్సరాలు ఇచ్చి వారికి స్టాఫ్ నర్స్ పోస్టులలో సర్దుబాటు చేయడం ద్వారా ఇప్పటికీ 20 సంవత్సరాలుగా కాంట్రాక్ట్ లో పనిచేస్తున్న వారికి రావలసిన స్టాఫ్ నర్స్ పోస్టులు ఖాళీ లేకపోవడం వల్ల అన్యాయం జరుగుతుందని ఏపీ హెచ్ ఏ ఎం ఎస్ ఏ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పి నాగవర్ధన్ విలేకరులు సమావేశంలో తన ఆవేదన వ్యక్తం చేశారు జీవో నెంబర్ 115 పట్ల పున పరిశీలించి ముందుగా కాంట్రాక్ట్ లో పనిచేస్తున్న స్టాఫ్ నర్స్ లకు రెగ్యులర్ చేసి శాశ్వత ఉద్యోగులుగా గుర్తింపు ఇవ్వమని కోరడమైనది అని ఈ విషయంలో ధర్నా చేస్తున్న స్టాఫ్ నర్స్ లకు మద్దతుగా ఏపీ హెచ్ ఏ ఎంఎస్ ఎ జిల్లా అధ్యక్షులు నాగవర్ధన్, నరేంద్ర, బి కిరణ్, ఎల్ శ్రీనివాసరావు, సిరాజ్, నిరంజన్ పాల్గొని నర్సులకు తమ మద్దతు తెలిపారు.

# పురుగుమందుల వినియోగం తగ్గించాలి

**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ :** పంటలపై విచక్షణ రహితంగా పురుగుమందుల వాడకం వలన ఆహార పదార్థాల విష పురితముగా మారి మనుష్యులలో వివిధ జబ్బులకు కారణమవుతాయని మండల వ్యవసాయ అధికారి అరుణ అన్నారు. ముప్పాళ్ళ మండలం లోని నర్నేపాడు గ్రామంలో వరి పంటలో గురువారం పొలం బడి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని 14 వారాలు జరుగుతాయని ఏవో అరుణ తెలిపారు. ఈ సందర్భంగా అరుణ మాట్లాడుతూ పంటల పై రైతులు శాస్త్రవేత్తలు సిఫారసు చేసిన విధం గానే ఎరువులు, పురుగు మందుల వాడాలని చెప్పారు. పొలం బడిలో రైతులు శాస్త్రవేత్తల సిఫారసు మేరకు

**మండల వ్యవసాయ అధికారి అరుణ**





పండించే పంటలో ఎంత శాతం ఎరువులు, పురుగుమందుల అవశేషాలు ఉన్నాయి చూసి ప్రభుత్వం వారు ఇండి గ్యాప్ సర్టిఫికెట్ అందజేస్తారని, ఇండి గ్యాప్ సర్టిఫికెట్ వచ్చిన పంటల ను (ఎఫ్ పి ఓ) ఫార్మర్ ప్రొడ్యూసింగ్ ఆర్గనైజేషన్ ద్వారా అధిక ధర వచ్చేలా చూస్తారని తెలిపారు. పొలం బడి ముఖ్య ఉద్దేస్యాలను ఆమె వివరించారు. ఆరోగ్యకరమైన పంటను పండిం చడం, పొలంలో ఉండే మిత్ర పురుగు లను సంరక్షించడం లక్ష్యమన్నారు. రైతులు పంటల అవరణాన్ని అర్థం చేసుకొని స్వయంగా నిర్ణయం తీసుకునే విధంగా నైపుణ్యాన్ని సంపాదించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ వ్యవసాయ సహాయకులు కె.ఎల్. ప్రియాంక, రైతులు పాల్గొన్నారు.

## వేమవరంలో సి.పి.ఎం. నేత లాల్ అహ్మద్ మృతి



**మాచవరం, మేజర్ న్యూస్ :** భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) సిపిఐ (ఎం) పల్నాడు జిల్లా మాచవరం మండల శాఖ సీనియర్ నాయకులు షేక్ లాల్ అహ్మద్ గురువారం సాయంత్రం అనారోగ్యంతో కన్నుమూశారు. గతంలో ఆయన మాచవరం మండలంలో జరిగిన అనేక ప్రజా ఉద్యమాలలో, ప్రజా పోరాటాలు, ప్రజా సాధారణ సమస్యలు, మరియు రైతాంగ ఉద్యమాలలో గురజాల నియోజకవర్గం రైతు కూలీ సంఘం అధ్యక్షులుగా పనిచేసి తమ వంతు ఎంతో కృషి చేశారు. శుక్రవారం మండలంలోని వేమవరం గ్రామంలో లాల్ అహ్మద్ అంత్యక్రియలు జరిగాయి. లాల్ అహ్మద్ అంత్యక్రియలు కార్యక్రమానికి సిపిఎం పార్టీ పల్నాడు జిల్లా రైతు సంఘం కార్యదర్శి ఏపూరి గోపాలరావు తో పాటు పల్నాడు జిల్లా నలువైపుల నుండి ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు లాల్ అహ్మద్ పార్థివ దేహం పై సిపిఎం పార్టీ జెండాను కప్పారు. అనంతరం జోహార్ కామ్రేడ్ లాల్ అహ్మద్ అంటూ నినాదాలు చేస్తూ ఆయన అంత్యక్రియలు నిర్వహించారు.

## పేదల పీడితుల ఉద్యమాలకు వేగుచుక్క 'సీతారాం ఏచూరి'

**రెంటచింతల, మేజర్ న్యూస్ :** పేదల పీడితుల ఉద్యమాలకు వేగుచుక్కయైన సిపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ సీతారాం ఏచూరి మృతి కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని సీపీఎం మండల కార్యదర్శి తిక్కా నాగేశ్వరరావు అన్నారు. వామపక్ష యోధుడు



సీతారాం ఏచూరి మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ శుక్రవారం స్థానిక సీపీఎం జెండా వద్ద ఆయన చిత్రపటానికి పలువురు కమ్యూనిస్టు నాయకులు పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి యువజన శ్రామిక మహిళ పీడిత ప్రజల పక్షాన నిలబడి, నిర్బంధాలను లెక్కచేయకుండా నమ్మిన సిద్ధాంతాల కోసం అవిశ్రాంతంగా పోరాడిన వ్యక్తి ఏచూరి అని కొనియాడారు. జీవితాంతం వామపక్ష భావాలతో గడిపి, మంచి నాయకత్వ లక్షణాలతో స్వశక్తితో జాతీయ స్థాయికి ఎదిగిన ఏచూరి సీపీఎం పార్టీకి ఎనలేని సేవలు అందించారన్నారు. సిపిఎం, వామపక్ష పార్టీలకు, భారత రాజకీయాలకు మార్గదర్శకంగా వ్యవహరించిన ఏచూరి ఆశయ సాధనకు అందరూ కృషి చేయడమే ఘన నివాళిగా పేర్కొన్నారు. కార్యక్రమంలో సీనియర్ కమ్యూనిస్టు నేత బుట్టి మరియదాస్, మహంకాళి ప్రకాశరావు, తొట్టిచెర్ల ఎలిషా, ఉల్లిందల పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయాన్ని తనిఖీ చేసిన ఎమ్మార్వో జియా ఉల్ హక్



**మాచర్ల మేజర్ న్యూస్ :** ప్రజలకు సేవలందించడంలో సచివాలయ ఉద్యోగులు అలసత్వం వహిస్తే సహించేది లేదని ఎమ్మార్వో షేక్ జియా ఉల్ హక్ హెచ్చరించారు. శుక్రవారం మండల పరిధిలోని కంభంపాడు సచివాలయాన్ని ఆయన తనిఖీ చేశారు.ఎమ్మార్వో జియాఉల్ హక్ మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగులు సమయపాలన పాటించాలన్నారు. నిబంధనలకు లోబడి ఉద్యోగ బాధ్యతలు నిర్వహించాలన్నారు.కొత్త ప్రభుత్వ గైడెన్స్ ప్రకారం ఎప్పటికప్పుడు అప్డేట్ అవుతూ,సంక్షేమ పథకాలను ప్రజలకు చేరేలా విధులు నిర్వహిస్తున్నారు. సచివాలయంలో సిబ్బంది నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించాలన్నారు.ఈ తనిఖీలలో ఆర్.ఐ శ్రీనివాసరావు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యువత గంజాయికి దూరంగా ఉండాలి : ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు, మేజర్ న్యూస్ :** శుక్రవారం గుంటూరు తూర్పు నియోజకవర్గంలో పలుచోట్ల వినాయక చవితి మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం



ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ ప్రజలందరిపై ఆ విఘ్నేశ్వరుని కృప ఉండాలని ప్రార్థించానన్నారు. యువత మత్తు పదార్థాలకు అలవాటై వారి భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారని గంజాయి కి యువత బానిస కాకుండా మనమందరం ఒకటై గంజాయి రహిత గుంటూరు గా మారుద్దామని ఎమ్మెల్యే నసీర్ అన్నారు.

## నిజమైన ప్రేమ ఎవరిది చిత్రం ప్రారంభం



**గుంటూరు మెడికల్, మేజర్ న్యూస్:** మెగా మూవీ అండ్ అసోసియేషన్ ఎస్-ఎస్ విజ్ఞాన కృష్ణ బ్యానర్ లో వస్తున్న 'నిజమైన ప్రేమ ఎవరిది' నూతన చిత్రానికి సంబంధించిన పూజా కార్యక్రమాలు శుక్రవారం గుంటూరు నగరంలోని నగరంపాలెంలో వైభవంగా జరిగింది. ఈ పూజా కార్యక్రమానికి హెూప్ విన్ హాస్పిటల్స్ చైర్మన్, సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ షమ సుల్తాన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. డాక్టర్ షమ సుల్తాన చిత్ర యూనిట్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. మెగా మూవీ అసోసియేషన్ అధినేత ఎన్ఎస్ నాయుడు ఈ చిత్రానికి సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ పఠాన్ మస్తాన్, ప్రొడ్యూసర్ బి. గోపి, కెమెరామెన్ అనిల్ కుమార్, హర్షవర్ధన్, హీరోయిన్స్ పుష్ప, అఖిలారెడ్డి, నటులు ఎన్ఎస్ నాయుడు, ఎన్ఎస్ లక్ష్మీ, అరుణ, హరిన, చేబ్రోలు భాషా, యోగి, బీజేపీ లక్ష్మీ, అంజలి, రమ్య, హరినా, రేఖా, షారిఫా, జై కుమార్, నరసింహ చౌదరి, సుందరరావు, హెూప్ విన్ హాస్పిటల్స్ మేనేజర్ పి. నాగేశ్వరరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పల్నాడు జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ బిషప్ జయప్రకాష్ వరద బాధితులకు చేయూత



**నరసరావుపేట మేజర్ న్యూస్** విజయవాడ పాకాయ పురం కండ్రిక సింగ్ నగర్ పలు ప్రాంతాల్లో వరదకు గురైన బాధిత కుటుంబాలకు గత కొన్ని రోజులుగా సహాయక కార్యక్రమలు చేస్తూ బాధితులకు చేయుతను పల్నాడు డిస్టిక్ పాస్టర్స్ ఫెలోషిప్ బిషప్ జయ ప్రకాష్ అందిస్తున్నారు శుక్రవారం తాళ్లాయపాలెం గ్రామ పల్లెకారులకు, మత్స్యకారులుకు. అక్కడ స్థానిక పాస్టర్ల,సంఘస్తుల కుటుంబాలకు, బిషప్ జయప్రకాష్ గంజికుంట ఆధ్వర్యంలో చీరలు లుంగీలు దోమ తెరలు పిల్లల డ్రస్సులు వరద వల్ల నిరాశ్రయులైన వాళ్లకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పల్నాడు డిస్టిక్ పాస్టర్స్ ఫెలోషిప్. జనరల్ సెక్రటరీ జి. ప్రకాష్, మాట్లాడుతూ. వీరికి మా ఫెలోషిప్ ద్వారా సహాయము చేయటం దేవుని వరమని భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమానికి పల్నాడు డిస్టిక్ పాస్టర్సఫెలోషిప్. పెద్దకూరపాడు నియోజకవర్గ ఇన్చార్జి. గుర్రం విజయ్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్య పాస్టర్లు పీటర్ పాల్ జోర్నిస్ రాంబాబు బాబురావు ఎలీషా డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానం మహాపుణ్యకార్యం

### వేద సీడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తులసి ధర్మచరణ్



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** పేదలకు, నిరాశ్రయులకు అన్నదానం చేయడం హహపుణ్యకార్యమని వేద సీడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తులసి ధర్మచరణ్ అన్నారు. స్థానిక గుజ్జనగుండ్లలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం వద్ద శ్రీ గణేష్ మిత్రమండలి ఆధ్వర్యంలో శుక్రవారం గణపతి విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి తులసి ధర్మచరణ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మహా నైవేద్యం సమర్పించి, వేద పండితుల నుంచి ఆశీర్వచనం స్వీకరించిన అనంతరం అన్నదానం మొదలు పెట్టారు. ఈ సందర్భంగా తులసి ధర్మచరణ్ మాట్లాడుతూ అన్ని దానాల్లో కన్నా అన్నదానం చాలా గొప్పదని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వినాయక చవితి ఉత్సవాలు అంగరంగవైభవంగా నిర్వహించటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. తొలి ఏడాది శ్రీ గణేష్ మిత్రమండలి ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలు ఆకాశమే హద్దుగా జరగటం, నేడు 7 వేల మందికి అన్నదానం చేయటం , ఇందుకు కుల, మత , వర్గ బేధాలు లేకుండా ప్రతి ఒక్కరు భాగస్వామ్యులై కార్యక్రమాన్ని విజయవంతం చేయటం మంచి శుభపరిణామన్నారు. ఈ ఆధునిక కాలంలో భగవన్నామస్మరణ ఏంతో మనశ్శాంతినందిస్తుందన్నారు. జీవితంలో దైవ గ్రంధాలు మనకు ఏంతో ఓర్పును, మంచి మార్గంలో నడిచేందుకు దోహద పడతాయన్నారు. ప్రతి ఒక్కరు సమాజంలో కుల, మత రహిత సమాజం కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు.

## విశ్వకర్మ జయంతి వేడుకల ఉత్తర్వుల పట్ల కూటమి ప్రభుత్వానికి విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం కృతజ్ఞతలు

**గుంటూరు,మేజర్ న్యూస్:** విశ్వకర్మ జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా ప్రభుత్వ పండుగ నిర్వహించేందుకు ఉత్తర్వులు జారీ చేయడం పట్ల ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసింది. ఈ మేరకు స్థానికంగా గుంటూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పావులూరి హనుమంతుడు మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ బీసీ సంక్షేమ శాఖ మంత్రి ని కలిసి విశ్వకర్మ జయంతి వేడుకల నిర్వహణ కు సంబంధించి వివరించడం జరిగిందని దీనిపై స్పందించిన మంత్రి వెంటనే ముఖ్యమంత్రి కార్యాలయానికి నోట్ పంపగా వెంటనే ప్రభుత్వం విశ్వకర్మ జయంతి వేడుకలను ప్రభుత్వ అధికారికంగా నిర్వహించేందుకు అన్ని జిల్లా కలెక్టర్లకు ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని పావులూరి తెలిపారు. ప్రభుత్వం ఈ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రా విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం తరఫున రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు కి ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ కి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి కి మరియు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు దగ్గుబాటి పురందేశ్వరి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న విశ్వ కర్మ జయంతి వేడుకలలో స్థానిక జిల్లా కలెక్టర్లు అందరూ కూడా సమన్వయంతో జిల్లా మంత్రులు శాసనసభ్యులను అధికారులను సమన్వయం చేసుకుంటూ ఘనంగా నిర్వహించాలని హనుమంతరావు కోరారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న విశ్వకర్మ జయంతి వేడుకల ద్వారా రాష్ట్రంలో ఉన్న



25 లక్షల మంది విశ్వబ్రాహ్మణుల సమస్యలను ప్రభుత్వానికి ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లేందుకు మంచి వేదికగా ఉంటుందని అన్నారు. అదేవిధంగా గతంలో కూటమి ప్రభుత్వం విశ్వబ్రాహ్మణ డిక్లరేషన్ పై ఇచ్చిన హామీ కి సంభందించి త్వరితగతిన ఉత్తర్వులు జారీ చేసే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. ముఖ్యంగా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విశ్వకర్మ జయంతి వేడుకలలో పాల్గొనడమే కాకుండా మే డే రోజు కాకుండా సెప్టెంబర్ 17 న విశ్వకర్మ జయంతి రోజు కార్మిక దినోత్సవం నిర్వహించాలని చెప్పటం శుభ పరిణామం ముఖ్యంగా విశ్వకర్మ యోజన పథకం ప్రారంభించడంతో పాటు 17 బీసీ కులాల వృత్తిదారులకు లబ్ధి చేకూరే విధంగా ప్రభుత్వం తోడ్పాటు అందించడం అభినందనీయమని హనుమంతరావు అన్నారు. విశ్వబ్రాహ్మణ సమాజం ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, అత్తలూరి వీరబ్రహ్మచార్యులు, కదిరి ఈశ్వర చారి పాల్గొన్నారు.

## డిగ్రీలో వృత్తి విద్య కోర్సులు ప్రవేశపెట్టాలి...

### ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్.



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** శుక్రవారం గుంటూరు మహిళా కళాశాలలో జరిగిన ఫ్రెషర్స్ డే కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే నసీర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ వృత్తి విద్య కోర్సులు ప్రస్తుతం రాష్ట్రంలో ఇంటర్మీడియట్ వరకు మాత్రమే ఉన్నాయని, డిగ్రీలో కూడా వృత్తి విద్య కోర్సులు ప్రవేశపెట్టి అనంతరం వారికి ప్రభుత్వం ఉపాధి కల్పించేలా అసెంబ్లీలో ప్రతిపాదిస్తానని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అన్నారు.వృత్తి విద్య కోర్సుల పట్ల విద్యార్థుల్లో ఆదరణ ఎక్కువగా ఉందని, ఇంటర్మీడియట్ తదుపరి వృత్తి విద్య కోర్సులు వారు నార్మల్ డిగ్రీ చదవవలసి వస్తుందని, అదే డిగ్రీలో కూడా వృత్తి విద్య కోర్సులు ఉన్నట్లయితే, వృత్తి విద్యను పట్టబద్ధులైన వారికి ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉంటాయి అని ఎమ్మెల్యే నసీర్ తెలియజేశారు . వృత్తి విద్య కోర్సులు విద్యార్థులకు టెస్ట్ బుక్స్ నుండి అందేలా సంబంధిత శాఖ మంత్రివర్యులు దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే నసీర్ గారు అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు సృజనాత్మకత మరియు క్రమశిక్షణ అవసరమని, మొబైల్ ఫోన్లను, ఇంటర్నెట్, భవిష్యత్తుకు ఉపయోగపడే విధంగా మాత్రమే ఉపయోగించాలని, ఫేస్బుక్, ట్విట్టర్ల స్నేహితులను నమ్మవద్దని ఎమ్మెల్యే నసీర్ అన్నారు. విద్యార్థులు వృత్తి విద్య కోర్సులను అంకితభావంతో నేర్చుకొని భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని ఎమ్మెల్యే నసీర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఆనంద్ బాబు, కార్పొరేటర్ సమత, కుటుంబరావు, జుబేర్, సునీత తదితర విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ హిందీ దినోత్సవ వేడుకల నిర్వహణ



**తెనాలి మేజర్ న్యూస్ :** సెప్టెంబర్ 14వ తేదీ దేశమంతటా నిర్వహించనున్న హిందీ దినోత్సవ వేడుకలు పురస్కరించుకుని పట్టణ మారిస్ పేట లోని నల్లమోతు చెంచు రామానాయుడు పురపాలక ఉన్నత పాఠశాలలో హిందీ దివస్ వేడుకలను హిందీ ఉపాధ్యాయ సంఘం గుంటూరు జిల్లా శాఖ, మరియు విద్యాశాఖ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సభా కార్యక్రమానికి అధ్యక్షత వహించిన హిందీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనిమిరెడ్డి విజయకుమార్ మాట్లాడుతూ 1949 సెప్టెంబర్ 14వ తేదీన హిందీ భాషను అధికారిక భాషగా ప్రభుత్వం ప్రకటించినప్పటి నుండి హిందీ దివస్ వేడుకలు దేశమంతట నిర్వహించడం జరుగుతుందన్నారు. హిందీ ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి,ఎన్ సిఆర్ పాఠశాల హిందీ ఉపాధ్యాయులు,పులి భాస్కర్ మాట్లాడుతూ హిందీ భాష చాలా వరకు సంస్కృత భాష నుండి గ్రహించబడిందని విద్యార్థులందరికీ చక్కగా అర్థమయ్యేలా సులభతరం చేయబడింది అని అన్నారు. ప్రపంచంలోని చాలా దేశాలలోహిందీ ముఖ్య భాషగా ఉండటం గర్వకారణం అన్నారు. హిందీ దివస్ సందర్భంగా హిందీ ఉపాధ్యాయునిగా తాను ఈ స్థాయిలో ఉండేందుకు సహకరించిన తమ గురువుగారి కుమారులు,మంగళగిరి ప్రాంతంలో హిందీ టీచర్ గా 1990 నుండి ఇప్పటివరకు ఎన్నో వేల మందికి హిందీ పాఠాలు నేర్పిన జివిఎస్ వరదాచార్యులను దుశ్యాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు, అనంతరం సన్మాన గ్రహీత జీవీఎస్ వరదాచార్యులు మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కువగా మాట్లాడే భాషలలో హిందీ రెండవ భాషని, లాంగ్వేజ్ ఆఫ్ యూనిటీగా మహాత్మా గాంధీ చే పిలవబడటం జరిగిందన్నారు. హిందీ నేర్చుకుంటే దేశంలో ఎక్కడికి వెళ్లినా భాష సమస్య లేకుండా జీవించవచ్చని తెలిపారు. ఎటువంటి భయం లేకుండా విద్యార్థులందరూ హిందీ చక్కగా నేర్చుకోవాలని సూచించారు. తెనాలి పట్టణంలోని ఉన్న హై స్కూల్స్ లో హింది బోధిస్తున్న ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. అలాగే హిందీలో అత్యధికంగా మార్కు లు సంపాదిస్తున్న విద్యార్థినీ విద్యార్థులను మెమొంటో ప్రశంసా పత్రంతో అభినందించారు. అలాగే ఇటీవల కేరళలోని వైనాడు ప్రాంతంలో వరద బాధితులకు అండగా నిలిచి తమ వంతు సాయంగా ధన సేకరణ చేసిన విద్యార్థినీ విద్యార్థులను ఈ సందర్భంగా మెమంటో ప్రశంసాపత్రంతో అభినందించారు. కార్యక్రమంలో హిందీ ఉపాధ్యాయ సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు తాటి నరేష్, హెచ్ఎం పీ వీ సుధారాణి బాపట్ల జిల్లా హిందీ ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి పిసిహెచ్ శివకుమార్, లలిత అండ్ కో - కుమార్, బి విజయ కుమారి,జ్యోతిరావు హిందీ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## 17 నుంచి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛతా హి కార్యక్రమం నిర్వహణ

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** ఈ నెల 17 నుండి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాన్ని గుంటూరు నగరంలో ప్రజలు, ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో విజయవంతం చేయడానికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు విభాగాదిపతులను ఆదేశించారు. శుక్రవారం కమిషనర్ క్యాంప్ కార్యాలయంలో గుంటూరు నగరంలో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమ అమలు పై విభాగాధిపతులు, ఇతర అధికారులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ భారత్ సంకల్పంతో ప్రవేశ పెట్టిన స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం అనే పరిశుభ్రతకు సంబందించిన ప్రచార కార్యక్రమం ఈనెల 17న ప్రారంభమై 15 రోజుల పాటు అనగా గాంధీ జయంతి అక్టోబరు 2వరకూ నిర్వహించాలన్నారు. సమావేశంలో ఎస్.ఈ. ఎం.శ్యాం సుందర్, సిటి ప్లానర్ డి.రాంబాబు, ఎంహెచ్ఓ మధు సూదన్, తూర్పు ఎంహెచ్ఓ(ఇంచార్జి) రామారావు, మేనేజర్ ప్రసాద్, ఏడిహెచ్ రామారావు, డిసిపి, ఈఈలు, ఆర్ఓలు, ఎస్ఎస్ లు పాల్గొన్నారు.

## ఎస్సి వర్గీకరణ పై, సుప్రీం కోర్టు తీర్పు రాజ్యాంగ విరుద్ధం:సబ్ కలెక్టర్ కు, ఎస్సి రిజర్వేషన్ వ్యతిరేఖ పోరాట సమితి విజ్ఞప్తి.



**తెనాలి టౌన్ న్యూస్ :** 1-8-24,తేదీన గౌరవ, సుప్రీం కోర్టు -ఎస్సి రిజర్వేషన్ లను రాష్ట్రాలు కులాలవారీగా వర్గీకరంచుకోవచ్చు'. అని ఇచ్చిన తీర్పు, రాజ్యాంగ విరుద్ధమని, ఈ తీర్పును, దేశంలోని అన్ని రాష్ట్రలలో, మాల కులముతో పాటుగా, అన్ని ఎస్సి. కులాలు పూర్తిగా వ్యతిరేకిస్తున్నాయని, వెంటనే పార్లమెంట్ జోక్యం చేసుకొని, ఆ తీర్పును నిలుపుదల చేయాలనీ, తెనాలి డివిజన్, ఎస్సి, ఎస్టీ వర్గీకరణ వ్యతిరేక పోరాటసమితి, ఆధ్వర్యంలో, సబ్ కలెక్టర్ కు వినతి పత్రం అందించారు. గతంలో, 4-11-2004,తేదీన గౌరవ సుప్రీం కోర్టు - ఎస్సి రిజర్వేషన్లను రాష్ట్రాలు కులాలవారీగా వర్గీకరంచుకోవడానికి విలులేదు, అని ఆర్టికల్ -341 'సవరించాలని మరియు కనీసం 14రాష్ట్రాలు వర్గీకరణకు అనుకూలంగా తెలపాలని తీర్పు ఇవ్వడం జరిగిందని, వారు తెలిపారు. కావున 1-8-24,తేదీన గౌరవ సుప్రీం కోర్టు, ఇచ్చిన తీర్పు, రాజ్యాంగ విరుద్దమని, కేవలం కొన్ని దళిత వ్యతిరేక రాజకీయ పార్టీలు, పన్నిన కుట్రలో భాగమని, ఈ విధమైన తీర్పు ని, ఉపసంహారించుకోవాలని, లేని పక్షం లో, రాజ్యంగాన్ని రక్షించుకోడానికి, దేశావ్యాప్తముగా, రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తామని, రాష్ట్రంలో కూడా, ఎస్సి రిజర్వేషన్ ను, వర్గీకరించే ఎటువంటి చర్యలు చేయవద్దని మనవి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా మాల మహానాడు, అధ్యక్షులు బొనిగల ప్రవీణ్, న్యాయవాదులు :కంచెర్ల కోటేశ్వరరావు, పిల్లి ప్రేమరాజ్, గుమ్మడి రవిరాజు, హైకోర్టు న్యాయవాది పొందుగల చైతన్య, బహుజన సమాజ్ పార్టీ, తెనాలి ఇంచార్జి, కారుమంచి సునీల్ సందీప్, తదితరులు పాల్గొన్నారు.